# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 26, జులై 2023 | 16 పేజీలు


## సకాలంలో యూరియా సరఫరా చేయాలి



16వ పేజీలో...



2లో...

### గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణకు

# పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ పకడ్బందీగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ సంబంధిత వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం గోదావరిఖనిలోని వైద్య కళాశాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ సందర్శించారు. జనరల్ ఆసుపత్రిని ఆసాంతం పరిశీలించిన జిల్లా కలెక్టర్ రోగులతో ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## బరిలో కౌశిక్ ఉన్నంట్లా..? లేనట్లా.. ?

**హుజురాబాద్ అభ్యర్థి ఎవరు..?**

2లో...

**పుష్కర కాలం తర్వాత విగ్రహావిష్కరణ మర్మం ఎమిటి..?**

**సభీకుల్లో అంతుకు చిక్కని ఆలోచనలు**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** దేశంలోనే ఆ కుటుంబం సుపరిచితం.. అందులో తెలంగాణ రాష్ట్రంలోనే సంపన్న కుటుంబాలలో.. ఒక వసుదైక కుటుంబం, అలాంటిది పుష్కర కాలం (12 సంవత్సరాలు) తర్వాత దివంగత సింగపూర్ రాజేశ్వర్‌రావు విగ్రహాన్ని హుజురాబాద్ పట్టణంలో నెలకొల్పడం, కరీంనగర్ జిల్లాతో పాటు హుజురాబాద్ నియోజకవర్గంలో అనేక రాజకీయ పార్టీల నేతల్లో, ప్రజల్లో. సభకు హజరైన శ్రేయోభిలాషుల్లో అంతుచిక్కని పరిపరి విధాల ఆలోచనలు రెకెత్తుతున్నాయి.



2లో...

# నిండు కుండలా ఎగువ మానేరు ప్రాజెక్టు

**30 అడుగులకు చేరిన జలాశయ నీటిమట్టం**

**నీటి మట్టం తిలకించడానికి తరులుతున్న సందర్శకులు**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** నాల్గు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారి వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు నిండు కుండలా కళ కళ లాడుతుంది. 31 అడుగుల సామర్థ్యం గల జలాశయంలోకి మంగళవారం సాయంత్రం వరకు 30 అడుగుల నీరు చేరుకుని, తొనుకులకు స్పిల్‌వే పైనుండి నీరు జారుతుంది. మరి కొద్ది గంటల్లో ప్రాజెక్టు పరవళ్లు తొక్కె అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎగువన కురుస్తున్న భారి వర్షాలకు ప్రాజెక్టుకు ప్రధాన అధారమైన సిద్దిపేట జిల్లా భూంపెల్లి మండలం కూడెల్లి వాగు–కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం పల్వంచ వాగుల నుండి భారి వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది.

### మహిళల ఆరోగ్యంతోనే

# కుటుంబం ఆరోగ్యవంతం

**పౌష్టికాహారంతోనే రోగాలు దరి చేరవు**

**వైద్య సేవలు వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలి**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యవంతంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అన్నారు. మంగళవారం రోజున తారక రామ బస్తీ దవాఖాన, గాంధీనగర్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద మహిళలకు అందిస్తున్న వైద్య సేవలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.

2 లో..




2వ పేజీలో...

## అధునిక టెక్నాలజితో అధికారులకు పని తగ్గుతుంది

**జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** మారుతున్న టెక్నాలజికి అనుగుణంగా సిసిటిఎన్‌ఎస్ నూతనంగా లాంచ్ చేసిన 2.0 అత్యాధునిక టెక్నాలజితో అధికారులకు పని భారం తగ్గుతుందని ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు టెక్ టీమ్, సిబ్బందికి సిసిటిఎన్‌ఎస్ 2.0 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

# ఎమ్మెల్యే వనమాపై అనర్హత వేటు

కొత్తగూడెం, జూలై 25 - ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుపై అనర్హత వేటు పడింది. మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు, తాజా ఎమ్మెల్యే వనమాపై అక్రమ ఆస్తుల వ్యవహారంపై హైకోర్టులో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన న్యాయస్థానం మంగళవారం తీర్పును వెలువరించింది. దీంతో కొత్తగూడెం ఎమ్మెల్యేగా 2018 నుంచి కొనసాగి నట్లేనని పేర్కొంది. దీంతో వనమా ఒక్కసారిగా షాక్ అయ్యారు. బీఆర్ఎస్ కార్యకర్తల్లో ఆందోళన నెలకొంది. ఈ విషయం సోషల్ మీడియా ద్వారా





నెట్టింట్లో హల్‌చల్ కావడంతో జిల్లా అంతా సంచలనంగా మారింది. 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున పోటీ చేసిన జలగం వెంకటరావు అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావుపై స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. దీంతో మాజీ ఎమ్మెల్యే జలగం, వనమా ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు ఆస్తులు లెక్కలు చూపారు. దీనిపై ఆధారాలు తీసుకొని కోర్టులో కేసు దాఖలు చేశారు. నాలుగేళ్ల సుధీర్ఘ పోరాటంలో రాష్ట్ర హైకోర్టు ఈ రోజు ఉదయం సంచలన తీర్పు చెప్పింది. ఈ తీరునపలో రూ.5 లక్షలు జరిమానా కూడా ఎమ్మెల్యే వనమాకు విధించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో సంబురాలు నెలకొన్నాయి. బాణసంచా కాల్చుతూ వేడుకలు జరుపుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు.

**- దేశంలోనే ఇది మొట్టమొదటి కేసు...**

భారతదేశ న్యాయ చరిత్రలోనే ఇది మొట్టమొదటి కేసు అని, ఎందుకంటే రూ.5 లక్షల జరిమానా అనేది ఇప్పటి వరకు ఎవరికీ విధించలేదు. ఈ కేసునకు సంబంధించిన విషయాలను హైకోర్టు న్యాయవాది వివరాలు వెల్లడించారు. 2018లో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన జలగం వెంకటరావుపై స్వల్ప ఓట్ల తేడాతో వనమా వెంకటేశ్వరరావు గెలుపొందారు. 2019లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పదవిని రద్దు చేయాలని కోరుతూ జలగం వెంకటరావు హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తన భార్యకు సంబంధించిన వ్యవసాయ భూమిని




ఫారం 26 అఫిడవిట్‌లో చూపించలేదు. దీన్ని ఒక నేరంగా పరిగణిస్తూ ఆ నేరం జరిగినప్పుడు దానిపై విచారణ జరిపి యాక్షన్ తీసుకోవాలంటూ జలగం వెంకటరావు చేసిన ఫిర్యాదుపై కోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ సంచలన తీర్పును వెలువరించింది. భారతదేశంలో మొట్టమొదటి కేసు ఇదే. ఎందుకంటే రూ.5 లక్షలు జరిమానా విదించిన కేసు కూడా ఇదే. 2018 నుంచి ఎమ్మెల్యేగా జలగం వెంకటరావునే ప్రకటించారు. తప్పుడు సమాచారం ఇవ్వడం, సమాచారం ఇవ్వకపోవడం కీలకమైన నేరంగా ఏడుగురు




జడ్జీలు ఉన్న న్యాయస్థానం పూర్తి విచారణ జరిపి తీర్పు చెప్పారు.

**- కొత్తగూడెంలో అంబరాన్నంటిన సంబురాలు మీరాకను మేమంతా ఆహ్వానిస్తున్నాము...**

మీ పాలనలో మాకు మరింత న్యాయం జరుగుతుంది... ఇక కొత్తగూడెం సేఫ్ అంటూ జలగం అభిమానులు సంబురాల్లో మునిగి తేలారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుతో కొత్తగూడెం పట్టణంలో సంబురాలు అంబరాన్నంటాయి. బాణసంచాలు కాల్చారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. కాగా రానున్న శాసనసభ ఎన్నికల్లోనూ జలగం వెంకట్రావుకే సీటు దక్కే అవకాశాలు మెండుగా ఉండటంతో ఆయన అనుచరుల ఆనందానికి ఆవధులు లేకుండా పోయాయి.

# ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అవాక్కులు చవాకులు పేడితే నీ నాలుక చీరేస్తాం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :**తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు తీసుకుని వెళ్తున్న మహానేత కేసీఆర్‌పై నోరు ఉంది కదా అని ఎలా పడితే అలా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని, నాలుక చీరేస్తా.. ఖబర్దార్ జాగ్రత్త అని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, శ్రీనివాస్‌రెడ్డిని ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యుల నియోజకవర్గం వారిని ఓడించడమే లక్ష్యంగా ఒక పార్టీని వేదికగా చేసుకొని కుట్ర పన్నుతున్న విషయాన్ని సామాన్య ప్రజలు సైతం అవగతం చేసుకున్నారని, రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో శ్రీనివాస్‌రెడ్డి ఒక రాజకీయ అజ్ఞానిగా మిగిలిపోవడం ఖాయమని తెలిపారు. ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట ఖమ్మం జిల్లా



ప్రజలు ఉన్నారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎవరు ఎన్ని డ్రామాలు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిచి, ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మూడోసారి అధికారంలోకి తేవడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, బొమ్మ రామ్మూర్తి, ఖమ్మం రూరల్ మండల పార్టీ ప్రెసిడెంట్ బెల్లం వేణు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు యలమద్ది రవి, లింగన్న సతీష్, పగడాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలి**

**- సీఐటీయూ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్**

ఆదిలాబాద్,ప్రభాతవార్త:

రాష్ట్రంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని ఈనెల 24, 25 తేదీలో




సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. హైదరాబాద్‌లో సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశాలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న ఈ సమావేశంలో సీఐటీయూ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా గత 20 రోజుల నుంచి గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి వీరి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, జిల్లా కోశాధికారి సునీత పాల్గొన్నారు.

## ఓటర్ ధరఖాస్తుల పరిశీలన
# వేగవంతం చేయాలి

ఖమ్మం, జూలై 25, ప్రభాతవార్త :




**మొదటి పేజి తరువాయి :** ఎలక్టోరల్‌కు సంబందించి ఫారం 6,7,8ల ద్వారా సమర్పించిన ధరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి, త్వరితగతిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రదాన అదికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా ఎన్నికల అధికారులతో దరఖాస్తుల పరిష్కార ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాల వారీగా ధరఖాస్తులు, పరిష్కారం, పెండింగ్ ధరఖాస్తులపై సమీక్ష చేశారు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి ఎన్నికల కమిషన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రదాన అధికారి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కెల్కర్ విపి గౌతమ్ మాట్లాడుతూ... జిల్లాలో ఓటర్ నమోదు, మార్పులు చేరులు, తొలగింపు ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు పారం 6 క్రింద 33933ధరఖాస్తులు అందగా, 28427దరఖాస్తుల పరిష్కారం చేసినట్లు, 5506 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయన్నారు. ఫారం 7 క్రింద 11511ధరఖాస్తులు రాగా, 6798ధరఖాస్తులు పరిష్కారం కాగా, 4713ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు, అలాగే పారం 8కింద 24772ధరఖాస్తులు రాగా 20167ధరఖాస్తులు పరిష్కరించినట్లు 4607ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పెండింగ్ ధరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కారం చేపేలా చర్యలు చేపట్టనున్నట్లు, ఎన్నికల కమీషన్ పోర్టల్‌లో ఆప్‌లోడ్ పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్దానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష్ అభినవ్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషణ్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధికగుప్తా, ఎస్డీసి ధశరద్, కలెక్టరెట్ ఎన్నికల విభాగ సూరింటెండెంట్ రాంబాబు, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి** :ఏకదాటిగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ నుండి ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు వరద క్రమంగా పెరుగును కారణంగా మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సూచి ంచారు. క్రమంగా మున్నేరు పెరుగు తున్న తరుణంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు మున్నేరు పరివాహక ప్రాంతా ల్లో పరిస్థితులను తెలుసుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎలాంటి విపత్తులు అయినా ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ముందస్తు చర్యల్లో భాగంగా అవసరం అయిన సామాగ్రిని సిద్ధం చేసుకుని అందుబాటులో ఉండాలని, ప్రజలను తరలించేందుకు వాహనాలు, పునరావాస కేంద్రాలు ఏర్పాటుకు అనువైన వసతి ఏర్పాటు చేసి ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని మేయర్, మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా డీఎస్పీ ఎ.గంగారెడ్డి ఆదేశాల మేరకు నిర్మల్ పట్టణంలోని జయశంకర్ విగ్రహం సిగ్నల్స్ వద్ద పట్టణ సీఐ పురుషోత్తం ఆధ్వర్యంలో మంగళవారం ట్రాఫిక్ ఎస్సై దేవెంధర్‌రెడ్డి వాహ నాలను తనిఖీ చేశారు. ఇందులో 57 వాహనాలను తనిఖీ చేయగా, నంబర్‌ప్లేట్ లేనివాహనాలకు నంబర్‌ప్లేట్స్ పెట్టించడం జరిగిందని, వాహనాలకు సంబంధించిన పాత చాలన్‌లను కట్టించడం జరిగిందని ట్రాఫిక్ ఎస్సై దేవెంధర్‌రెడ్డి తెలిపారు. సీఐ పురుషోత్తం వాహనాల యజమానులకు సమావేశం ఏర్పాటుచేసి డీఎస్పీ గంగారెడ్డి సమక్షంలో వారికి అవగాహన కల్పించి మాట్లాడారు.

# దేవంపల్లి గురుకులంలో విద్యార్థికి ఫిట్స్... ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూర్ మండల పరిధిలోని దేవంపల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో అలుగునూర్‌కు చెందిన సిరిసిల్ల పూజిత్ ఇటీవల ఇంటర్ మొదిటి సంవత్సరం అడ్మిషన్ పొందాడు. సిరిసిల్ల పూజిత్‌కు సోమవారం రాత్రి ఒక్కసారి జ్వరం వచ్చి వాంతులు, విరోచనాలు చేసుకున్నాడు. అస్వస్థకు గురై హాస్టల్లోనే పడుకున్నాడు. మంగళవారం తెల్లవారుజామున పూజిత్‌కు జ్వరం తగ్గకపోగా, ఒకసారి ఫిట్స్ వచ్చి ప్రాణాలతో కొట్టుమిట్టాడంతో తోటి స్నేహితులిద్దరు వెంటనే ప్రథమ చికిత్స అందించడంతో ప్రాణాపాయస్థితి నుండి బయటపడ్డాడు. దీంతో విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందడంతో తల్లిదండ్రులు



పాఠశాలకు వచ్చి తమ కొడుకు పూజిత్ ఆరోగ్యం గురించి పాఠశాల ప్రిన్సిపల్ ను అడగగా నాకు ఎలాంటి సమాచారం లేదని మాట దాటేశారు. మాకొడుకు పూజిత్‌కు జ్వరం వచ్చినప్పటికీ, జరిగిన ప్రమాద విషమైన తల్లిదండ్రులకు ఎందుకు సమాచారం అందించలేదని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రాణాలంటే లెక్క చేయడం లేదని విద్యార్థి తల్లిదండ్రులు ఆగ్రహానికి గురైయ్యారు. పాఠశాలలోని విద్యార్థులకు వైద్యసేవ అందించ వలసింది జిఎన్ఎమ్ ఏంచేస్తున్నారని తల్లిదండ్రులు ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించగా, అనుస ^కుండా సెలవుల్లో వెళ్లారని ఇప్పుడు ఏం జరిగిందని రాద్ధాంతం చేస్తున్నారని తల్లిదండ్రుల పట్ల ప్రిన్సిపాల్ దురుసుగా ప్రవర్తిం చారు. రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుంటే ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు అసౌకర్యాల మధ్య పాఠశాలలో విద్యాబోధన కొనసాగిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపించారు. హాస్టల్లో బాత్రూమ్స్ పరిశుభ్రంగా లేకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని, బాత్రూంలో డోర్లు, నల్లాలు లేవని సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పలుమార్లు తెలిపిన ప్రిన్సిపాల్ పట్టించుకోవడంలేదని విద్యార్థులు అరోపిస్తున్నారు. పాఠశాలలోని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్‌పై గతంలో ఆయనపై ఎన్నో ఆరోప ణలు ఉన్నపటికీ ఉన్నతాధికారులు పట్టించుకో ^పోవడం ఏమిటని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ శ్రద్ధ చూపించి, వారి సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అత్యాచారానికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి, కేంద్ర హోం మంత్రి రాజీనామా చేయాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

మణిపూర్ మహిళల అత్యాచారానికి నైతిక బాధ్యత వహిస్తూ మణిపూర్ ముఖ్యమంత్రి, కేంద్రం హోం మంత్రి రాజీనామా చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ప్లకార్డులతో మంగళవారం పెద్దపల్లిలోని అంబేద్కర్ విగ్రహం ముందు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మణిపూర్ గ్రామంలో జాతుల సమస్య ఉద్యం ఉధృతమై మహిళలను వివస్త్రాలను చేసి అత్యాచారం చేసిన ఘటన సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసిందని అన్నారు. దీనికి నైతక బాధ్యత వహించి మణిపూర్ ముఖ్యమంత్రి బీరన్‌సింగ్, కేంద్ర హోం శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కోడెం స్వామి, పెద్దపల్లి పట్టణ కార్యదర్శి చంద్రగిరి ఉదయ్



కుమార్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆరెపల్లి మానస్ కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బాలసాని లెనిన్, మాచర్ల అంజి, శ్రీకాంత్, స్టాలిన్, కల్లెపల్లి నవీన్ తదితరులున్నారు.

# దేవుడి పేరు చెప్పి ఓట్లు అడిగేది బీజేపీ పార్టీ

## -ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

దేవుడి పేరు చెప్పి ఓట్లు అడిగే బీజేపీ పార్టీల నేతలు.. మందిరాల నిర్మాణానికి ముందుకు రావడం లేదని, గతంలో యాభై అయిదేళ్ల పాలించి ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ పార్టీ.. ప్రస్తుతం ప్రజలకు బూటకపు హామీలు ఇచ్చి మాయమాటలు చెప్తోందని ఎమ్మెల్యే జోగురామన మండిపడ్డారు. ఆదిలాబాద్ పట్టణంలోని 33వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కాలనీకి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు డప్పు చప్పుల్ల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వయం సహకార సంఘం కమ్యూనిటీ హాల్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి కమ్యూనిటీ హాల్‌ను లాంచనంగా ప్రారంభించారు. అదేవిధంగా సీసీ రోడ్లు , డ్రైనేజ్ నిర్మాణాలతో పాటు వార్డులోని సవారి బంగ్లా షెడ్‌ను స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ఈమేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అతిథులను శాలువా, పుష్పగుచ్ఛలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహరం పండగను ఘనంగా జరుపుకునేందుకు తగు సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సిలర్ అలాల్ అజయ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు రోకండ్ల రమేశ్, మైనార్టీ నాయకులు సలీం పాషా, అశోక్, లలిత, మున్సిపల్ కమిషనర్ శైలజ పాల్గొన్నారు.

# వ్యక్తిగత పారిశుద్యంపై విద్యార్థులకు అవగాహన

**సారంగాపూర్, ప్రభాతవార్త :**



మండలంలోని కౌట్ల(బి) గ్రామంలో నేతాజీ పబ్లిక్ స్కూల్ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు పారిశుద్యంపై పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మంగళవారం అవగాహన కల్పించారు. వ్యక్తిగత పారిశుద్యం, విద్యార్థులకు ఖచ్చితంగా పాటించాలని, చుట్టు పక్కల ఇంటిచుట్టూ నీటిని నిలువ ఉండకుండా చూడాలని, లేకపోతే దోమకాటు ద్వారా డెంగ్యూ మలేరియా వ్యాధిబారిన పడవల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నారాయణ, అంగన్‌వాడీ టీచర్ అన్నపూర్ణ, ఆశా వర్కర్ చిన్నవ్వ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# భైంసాలోని గ్రామాలు, గడ్డెన్నవాగు ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



భైంసా మండలంలోని పలు గ్రామాలను, గడ్డెన్నవాగు ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మంగళవారం సందర్శించి అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మొత్తం నీటిమట్టం 1.852 టిఎంసిలు కాగా ప్రస్తుతం 1.574 టిఎంసిలు ఉందని, 6500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని, మొత్తం 8 గేట్లు కాగా ఒక గేటు ద్వారా 8450 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతీ మంగళవారం నిర్వహించే డ్రై డే సందర్భంగా భైంసా మండలంలోని డ్రై డేలో భాగంగా ఖత్గాం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించి గ్రామంలోని నర్సరీలో మొక్కలను, డంపింగ్‌యార్డును పరిశీలించారు. కలెక్టర్ గ్రామ వీధుల్లో పర్యటిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడా కూడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని న్నారు. కాలువలలో చెత్తాచెదారం వేయకుండా శుభ్రంగా ఉంచుకునేల

అధికారులు, వైద్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కూలర్లు, టైర్లలో కుండీలలో నీరు నిల్వ ఉండడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచకపోవడం వల్ల దోమలు వస్తాయని, వాటివల్ల అనారోగ్యంబారిన పడతామని వారికి వివరంగా తెలియజేయాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. పల్లె ప్రకృతి, క్రీడా ప్రాంగణాన్ని సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్పీవో శివకృష్ణ, గొబ్బుల కృష్ణ, ఎంపివో మోజమ్, తహసిల్దార్ చంద్రకాంత్ రెడ్డి, సర్పంచ్ రాజు, కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



# రోడ్డు ప్రమాదంలో ధర్మపురికి చెందిన న్యాయవాది మృతి

**ధర్మపురి,ప్రభాతవార్త :**



ధర్మారం మండలం బంజరుపల్లి స్టేజి వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మపురికి చెందిన న్యాయవాది తిర్మందాస్ సత్యనారాయణ(50) మృతి చెందడంతో ధర్మపురిలో విషాదం చోటుచేసుకుంది.సంఘటన వద్ద ఉన్న స్థానికులు తెలిపిన ప్రకారం ఉన్నాయి.సత్యనారాయణ తన వ్యక్తిగత పనులతో కారులో కరీంనగర్‌కు వెళ్లి సాయంత్రం వేళలో తిరిగి వస్తున్నాడు.అతని కారు బంజరుపల్లి స్టేజ్ వరకు రాగానే ఎదురుగా కరీంనగర్ వైపు వెళ్తున్న ఓ వ్యాను ఢీకొట్టడంతో సత్యనారాయణకు తీవ్ర గాయాలయ్యాయి.అతనిని వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు.సత్యనారాయణ గత కొన్ని సంవత్సరాల నుండి న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నారు.ఇతని మృతి పట్ల న్యాయవాదులతో పాటు స్థానికులు విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు.మృతుడికి భార్య,ఓ కుమారుడు,ఓ కూతురు ఉన్నారు.

# నేటి నుండి నిరవధిక సమ్మెకు దిగనున్న గ్రామపంచాయితీ సిబ్బంది

**చిగురుమామిడి, ప్రభాతవార్త**



చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామ పంచాయితీల్లో పనిచేస్తున్న సిబ్బంది, కార్మికులు బుధవారం నుండి తెలంగాణ గ్రామ పంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు మంగళవారం రోజున ఎంపిడీఓకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నట్లు సంఘ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బింగి గణేష్, మండల అధ్యక్షులు వేల్పుల రాములు తెలిపారు. వీరు మాట్లాడుతూ తమ న్యాయపర సమస్యలు పరిష్కారం అయ్యేవరకు నిరవధిక సమ్మె చేయనున్నట్లు, గ్రామ పంచాయితీ సిబ్బందికి కనీస వేతనం 15,500 ఇవ్వాలని, కారోబార్, బిల్‌కలెక్టర్, ఎలక్ట్రిషియన్, పంపు ఆపరేటర్లకు కనీస వేతనం 19,500 చెల్లించాలని, కారోబార్, బిల్‌కలెక్టర్లను పంచాయితీ కార్యదర్శులకు సహాయ కార్యదర్శులుగా నియమించాలని, వేతనాలు ప్రభుత్వమే నేరుగా అందరికి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో అశోక్, మొండయ్య, రమేష్, శ్రీనివాస్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# చేయూతనందించిన బాల్య స్నేహితులు

**ఖానాపూర్, ప్రభాతవార్త :**

ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని ఐబి గెస్ట్ హౌజ్ వద్ద 1998-99 టెన్త్‌క్లాస్ బ్యాచ్‌కు చెందిన మిత్రులు అరుణోదయ వెల్ఫేర్ అసోసియేషన్ ఖానాపూర్ ఆధ్వర్యంలో వారి మిత్రుడు కుటుంబానికి సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డి శ్రీనివాస్ భార్య, కూతురు(గడ్డి లక్ష్మి) పేరిట 55 వేల రూపాయలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. అయితే గత రెండు సంవత్సరాల కిందట గడ్డి శ్రీనివాస్ గుండెపోటుతో ఇరాక్ దేశంలో మరణించారు అని, గడ్డి శ్రీనివాస్ కూతురు భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని ఫస్ట్ క్లాస్ నుంచి టెన్త్ క్లాస్ వరకు స్కూల్ ఫీజు లేకుండా పాపకు ఉచితంగా చదివిస్తానని విజేత స్కూల్ డైరెక్టర్లు శ్రీనివాస్ తెలిపారు. ఎంఎం డిఫెన్స్ అకాడమీ నిర్మల్ జిల్లా డైరెక్టర్ అడిదెల రాజేష్వర్ ఫస్ట్‌క్లాస్ నుంచి టెన్త్ క్లాస్ వరకు పాపకు బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు సామాగ్రి సదుపాయాలు అందిస్తానని అన్నారు. అరుణోదయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మునుముందు ఇటువంటి ఎన్నో మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సేవకై అండగా ఉంటుందని అరుణోదయ వెల్ఫేర్ అసోసియేషన్ మిత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిని సంతోష్, మామిడాల సుధాకర్, మదిరె శ్రీనివాస్, మిరియాల శ్రీనివాస్, గంగా ప్రసాద్, లక్ష్మిరాజం, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ హింసకాండ ఘటనపై మోదీ సమాధానం చెప్పాలి

కోరుట్ల, ప్రభాతవార్త



మణిపూర్‌లో స్త్రీల పట్ల జరిగిన హింసకాండ సంఘటనకు శాంతి చర్యలకు పీయం నరేంద్రమోదీ తక్షణమే పార్లమెంట్‌లో సమాధానం చెప్పాలని సీపీఐ నేత, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు డిమాండ్ చేశారు. ఈ హింసకాండను నిరసిస్తూ సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో పాత మున్సిపల్ నుండి కొత్త బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి, స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్ తెగకు చెందిన ఇద్దరు మహిళలను వివస్త్రను చేసి, ఊరేగించి దారుణ ఘటనపై అక్కడ రాష్ట్ర ప్రభుత్వాని బర్తరఫ్ చేసిన సమస్యలు పరిష్కారం కొరకు శాంతి నెలకొల్పాలన్నారు. మే 4న మణిపూర్‌లో జరిగిన ఘటనను నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. హింసకాండకు బాధ్యత వహించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాష్ట్ర ముఖ్యమంత్రి బీరం సింగ్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు గుమ్మడి రమేష్, ఎల్లపోషన్న, కొంచెం శంకర్, నాగరాజు, రజియా, పద్మ తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కోరుట్ల, ప్రభాతవార్త



వీఆర్ఏలకు పే స్కేల్ ప్రధాత ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చిత్రపటాలకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, వీఆర్ఏలు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు గొడిసెల గంగాధర్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మండలాధ్యక్షుడు వీరయ్య, ఉపాధ్యక్షులు దామ శ్యామ్, కార్యదర్శి సంజయ్‌లతోపాటూ వీఆర్ఏలు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలి

తిమ్మాపూర్, ప్రభాతవార్త



బీజేపి పాలిత ప్రాంతం మణిపూర్‌లో మహిళలపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆల్‌ఇండియా అంబేద్కర్ సంఘం మండల నాయకులు పొరునంది జలపతిడిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ లబ్ధికోసం ప్రజలమధ్య మత విద్వేశాలను రెచ్చగొట్టి హింసకు పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి తెగల మధ్య జరుగుతున్న ఘర్షణలను అడ్డుకోవాల్సిన బీజేపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అమాయక ప్రజల ప్రాణాలను బలికొంటుందని పేర్కొన్నారు. మణిపూర్ హింసకాండకు బీజేపి ప్రభుత్వం బాధ్యత వహిస్తూ, హింసకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కవ్వంపల్లి పద్మ, జిల్లా సహయకార్యదర్శి కోయడ మురళి, మండల ఉపాధ్యక్షులు తూర్పాటి అజయ్, సముద్రాల మల్లేష్, అలువాల సంపత్, తిరుపతి, ఆనందం, వెంకటస్వామి, ఎనగందుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తడి వలలో చిక్కుకున్న కొండ చిలువ

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండల కేంద్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు మత్తడి పైన చేపలు బయటికి పోకుండా ఏర్పాటు చేసిన వలలో భారీ కొండచిలువ చిక్కింది. మంగళవారం చిక్కిన భారీ కొండ చిలువ చేపల చెరువులో నుండి బయటకు పోకుండా ఏర్పాటు చేసిన వలలో బంధించి స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సిహెచ్ సురేష్ స్థలానికి చేరుకున్నారు. ఆ కొండచిలువను స్థానికుల సహకారంతో వలను తొలగించి సురక్షితంగా తీసుకెళ్ళారు. ఘటన స్థలానికి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాజేశ్వర్ రావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సౌమ్య చేరుకుని ఆ కొండచిలువను సురక్షితంగా అడవిలో విడిచిపెడతామని తెలిపారు. ఈ సంఘటన స్థలంలో బోనగిరి అనిల్, ముంజ శ్రీకాంత్, సాయితేజ, అనగోని అంజన్న, ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఓదెల మల్లన్న హుండీ ఆదాయం రూ. 28 లక్షల 3వేల 274

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆలయ ఈవో బి. సదయ్య రెడ్డి పర్యవేక్షణలో దేవాలయంలో స్వామివారి మూడు నెలల హుండీలు విప్పగా రూ. 28 లక్షల 3వేల 274 (28,03,274) వచ్చినట్లు ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు, సుల్తానాబాద్ దేవాలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మంత్రి కెటిఆర్ జన్మదినం పురస్కరించుకుని గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులకు మంగళవారం మాజీ ఎంపీటీసీ సభ్యుడు అక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. పాఠశాలలోని 300 మంది విద్యార్థినులకు వాటర్ బాటిల్స్ ను అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు పలువురు విద్యార్థినులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



విద్యుత్ అవసరాలు మరియు, విద్యుత్ ఖర్చుల భారం దృష్ట్యా స్వయం సహాయక (ఎస్‌హెచ్‌జి) సభ్యులు స్వంతంగా సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని విద్యుత్ ఖర్చును గణనీయంగా తగ్గించుకోవచ్చునని గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు అన్నారు. మంగళవారం స్త్రీనిధి-రెడ్‌కో వారి ఆధ్వర్యంలో గంభీరావుపేట పంచాయతీ కార్యాలయంలో రూఫ్‌టాప్ సోలార్ వినియోగంపై నిర్వహించిన అవగాహన సదస్సులో సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోలార్ విద్యుత్ యూనిట్ ఏర్పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందన్నారు. నెట్ మీటరింగ్‌తో విద్యుత్‌ను గృహ అవసరాలకు వినియోగించగా, మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇచ్చి అవసరమున్నప్పుడు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. సోలార్ విద్యుత్ యూనిట్లకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన కరపత్రాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగారపు నాగరాజుగౌడ్, స్త్రీనిధి జిల్లా ఆర్ఎం సతీష్, డీపీఎం పద్మయ్య, ఏపీఎం సుదర్శన్‌లతో పాటు మండలానికి చెందిన పలువురు సీసీలు, సీఏలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత బీరం వెంకటలక్ష్మి సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత బీరం వెంకట లక్ష్మి సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి, కుటుంబ సభ్యులకు అతిథుల చేతుల మీదుగా భర్త లింగయ్య, కుమారులు, కోదండ్లు బీరం రాజేందర్, తిరుమల, తిరుపతి, భాగ్యలక్ష్మి, కూతుర్లు, అల్లుండ్లు రాజేశ్వరి రామస్వామి, లక్ష్మి రంగయ్య, మాధవి సత్యంలకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ భీష్మాచారి అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వాతం వెంకటేశ్వర్లు, మేరుగు సారంగం, నవీన్, తిరుపతి, రాజు పాల్గొని కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన దాత కుటుంబానికి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, పృధ్వీరాజ్, వాసు, లయన్ విజయలక్ష్మి, కళావతి, త్రివేది కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకునిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సోషల్ మీడియాలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. కాగా ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ మైనార్టీ యూత్ నాయకులు కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు అతిక్‌లతో పాటూ పలువురు యూత్ నాయకులున్నారు.

## పీఆర్టీయుయ సభ్యత్వ నమోదు

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని సిరి కొండ ప్రాథమిక, జిల్లా పరిషత్, మోడల్ పాఠశాలల్లో, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలంలోని పలు పాఠ శాలలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అడ్లగట్ట శ్రీనివాస్, నడిగడ్డ రాజులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే క్లీయర్ చేయాలన్నారు. పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలన్నారు. 2003డీఎస్‌సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు కోగిల కృష్ణ, సిరిపురం వెంకటేష్, పాటిల్ ధరందీప్, చింత సురేశ్, ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పి.ఎ వరప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, మంగళవారం రామకృష్ణకాలనీలోని ఉపగ్న హోమ్స్ తన ఇంటికి వెళ్లి రాష్ట్ర సాంస్కృతి సారధిచైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ల్ పరామర్శించారు.

# గిరిజన పాఠశాల ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్

## వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించాలి

*తుంగతుర్తి 25 ప్రభాతవార్త*

పాఠశాల పరిసరాలు అధ్వానంగా విద్యార్థులకు కావాల్సిన వసతులు సరిగా లేకపోవడంతో పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గభవానిపై అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.



మంగళవారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినీలకు తాగునీరు కలుషితం కావడంతో వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పాఠశాలను సందర్శించి



పరిసరాలను కలియ తిరిగి పరిశీలించారు. ఈ మేరకు పాఠశాలలోని వంట గదులు, తరగతి గదులతో పాటు పరిసరాలను, వాటర్ సప్లై ప్రదేశాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులు తాగడానికి ఆర్ఓఆర్ వాటర్ లేకపోవడంతో కలుషిత మంచినీరు తాగి విద్యార్థినీలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. వెంటనే పాఠశాలలో విద్యార్థులు తాగడానికి మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. వర్షాకాలం ఉన్న దృష్ట్యా విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు. దోమలు నిల్వ ఉండకుండా పాఠశాల ఆవరణలో నిలిచి ఉన్న నీటిని మట్టి పోసి చదును చేయాలన్నారు. ఇటీవల వర్షాలకు పాఠశాల ఆవరణలో నీరు నిలవడంతో బురదగా మారి ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెను ప్రకారం ఆహారం అందించాలని కోరారు. నాణ్యమైన కూరగాయలను మాత్రమే వాడాలన్నారు. పాఠశాలలో సమస్యలు చాలా ఉన్నాయని వారం రోజులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోతే చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్ దుర్గభవానిని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి హెచ్చరించారు.



విద్యార్థులు జేసిని కలిసి తమకు నెలకొన్న సమస్యలను వివరించారు. వాటర్ కలుషితం కావడంతో విద్యార్థినీలు అస్వస్థతకు గురైనట్లు నీటి శాంపిల్‌ను ల్యాబ్‌కు పంపించనున్నట్లు తెలిపారు. వారి వెంట తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడిఓ భీంసింగ్, ఎంఈఓ లింగయ్య, ఆర్సీఓ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# పత్తి సాగులో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

*పెన్‌పహాడ్, జూలై 25 ప్రభాతవార్త*

మండల పరిధిలోని మాచారం గ్రామంలో మంగళవారం శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి ఇంచార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి. లవకుమార్, శాస్త్రవేత్తలు నరేష్, ఆదర్శ్ బృందం క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సాగు చేసిన పత్తి పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల వలన ప్రతి పంటలో నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉంటే మొక్కలు కుళ్లిపోయి చనిపోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. అటువంటి లక్షణాలు ఉంటే నివారణకు ట్రైకోడెర్మా 5 మి.లీ లీటర్ నీటికి కలిపి మొక్క వేర్ల దగ్గర పోయాలన్నారు. పత్తి పంట త్వరగా కోలుకోవడానికి నీటిలో కరిగే ఎరువులు అయిన 19:19:19 లేదా మల్టీ కె 13:0:45 లేదా యూరియా 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పంటలపై పిచికారీ చేసుకోవాలని తెలిపారు. రసం పీల్చే పురుగులు, పేనుబంక, పచ్చదోమ వంటివి గమనించినట్లయితే వాటి నివారణకు ఇమిడాక్లోప్రిడ్ లేదా అసిటామిప్రిడ్ లేదా



అసిఫేట్ పిచికారీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీకృష్ణ సందీప్, రైతులు బంటు రాములు, కేశవులు రావే, విద్యార్థులు గోవర్ధన్, అజయ్, రాజు, సుజాన్ పాల్గొన్నారు.

# మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే భర్తరఫ్ చేయాలి

*పెన్‌పహాడ్, జూలై 25 ప్రభాతవార్త*

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను అరికట్టడంలో ఘోరంగా విఫలమైన మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే భర్తరఫ్ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మణిపూర్ రాష్ట్రంలో గత 83 రోజులుగా మారణహోమం జరుగుతుందని, వందల మంది ఆదివాసీ తెగలు, ఇతర ప్రజలకు హత్యలకు గురి చేస్తూ మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ సామూహిక అత్యాచారానికి పాల్పడుతున్న మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మణిపూర్‌లో



వందల కొద్ది హత్యలు, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నందున ఇంటర్నెట్ సేవలు నిలిపివేయాల్సి వచ్చిందని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం ఆ రాష్ట్ర బిజెపి పాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు. వందల కొద్ది ఘటనలు జరిగాయని ముఖ్యమంత్రి ప్రకటించడం సిగ్గుచేటన్నారు. ఆదివాసీ మహిళ అయినటువంటి రాష్ట్రపతి, దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు తక్షణం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలలుగా మణిపూర్‌లో మారణహోమం జరుగుతున్నా ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం, విదేశాలు తిరగడం చేశారే తప్ప ఆ రాష్ట్రంలో పర్యటించి శాంతిని నెలకొల్పలేకపోయారని విమర్శించారు. ప్రధాని ప్రారంభంలోనే స్పందించి ఉంటే ఇటువంటి దారుణాలు, మహిళలపై అత్యాచారాలు జరిగేవి కావన్నారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు నెత్తి, నోరు మొత్తుకున్నా ప్రధాని స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారాలకు పాల్పడిన బిజెపి గుండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు, మాజీ ఎంపిటిసి నెమ్మాది లక్ష్మి, ప్రజా గాయకుడు బాదె నరసయ్య, శ్రీనివాస్, వెంకన్న, నరసయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకానికి చేయూత

*నడిగూడెం, జూలై 25 ప్రభాతవార్త*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, హార్టికల్చరల్ ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం చేయూతనిస్తుందని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యానవన, వ్యవసాయ, ఉపాధి హామీకి సంబంధించిన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దాదాపు 12 రకాల పండ్ల తోటలు సాగు చేసుకునేందుకు ఉపాధి హామీ కార్డు కలిగిన ఐదెకరాల్లోపు చిన్న సన్నకారు రైతులకు ఉపయోగపడుతుందన్నారు. తోటలు పెంచుకోవడానికి, గుంతలు తీయడానికి, మొక్కలు నాటడానికి, ఎరువులకు, ఊతకర్ర కట్టడానికి, మెరుపులు వేయడానికి నెలనెలా



పర్యవేక్షణ చేయుటకు మూడు సంవత్సరాల వరకు యాజమాన్యం డబ్బులు నూరు శాతం ఉపాధి హామీ పథకం నుండి ఇస్తారన్నారు.

## శాలిగౌరారం ప్రాజెక్టు నీటి విడుదల



*శాలిగౌరారం 25 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ అన్నారు. నల్గొండ జిల్లాలోని మధ్య తరహా ప్రాజెక్టుల్లో ఒకటైన శాలిగౌరారం ప్రాజెక్టు నుండి మంగళవారం వానకాలం పంటలకు తుంగతుర్తి శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం సాగునీటిని విడుదల చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందించడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని అన్నారు. ఈ ప్రాజెక్టు కింద సుమారుగా ఐదు వేల ఎకరాల వరకు సాగు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ డిఈ సత్యనారాయణ, ఏఈ రాములు, సర్పంచ్‌లు హరిత వీరబాబు, శంకరయ్య, వీరయ్య, ఎంపిటిసి సైదమ్మ శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ శేఖర్‌బాబు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ నీటి సంఘం చైర్మన్ హరీష్‌రెడ్డి, తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకటరమణరెడ్డి, ధనుంజయ, జీడికల్లు, వెంకన్న, నాగయ్య, గణేష్, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



*శాలిగౌరారం 25 ప్రభాతవార్త*

తహసీల్దార్ కార్యాలయంలో విఆర్ఏలకు సిఎం కెసిఆర్ పే స్కేల్ అమలు చేయడం పట్ల మంగళవారం ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా విఆర్ఏల జేఏసీ కన్వీనర్ మహ్మద్ రఫీ, మండల అధ్యక్షులు లింగయ్య, ఉపేందర్, ప్రశాంత్, మమత, రాములు, సైదులు, ఆదివయ్య, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## సంగెం వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



*తుంగతుర్తి 25 ప్రభాతవార్త*

అన్నారం కొమ్మాల మధ్య సంగెం గ్రామ శివారులో ఉన్న సంగెం వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు సంగెం వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మంగళవారం వాగును పరిశీలించారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ప్రజా రవాణా స్తంభించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అన్నారం సంగెం గ్రామ ప్రజలకు వాగు వల్ల సూర్యాపేటకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని అన్నారు. వరద నీటిని ప్రజలు దాటే ప్రయత్నంలో అనేకసార్లు కొట్టుకుపోవడం జరిగిందని అన్నారు. గతంలో కొందరు వాగు దాటే ప్రయత్నంలో వాగు ఉధృతికి కొట్టుకొని పోయి చనిపోయిన దాఖలాలు ఉన్నాయని అన్నారు. రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం బర్లు, గొర్లు, పశువులు మనుషులు టూవీలర్ వాహనాలు కారు, ట్రాక్టర్లు ఆ వరద ప్రవాహంలో కొట్టుకుపోవడం తరచూ జరుగుతుందని అన్నారు. గతంలో వాగు ప్రవహించే ప్రాంతంలో చిన్న బుర్రలు వేసి రోడ్డు నిర్మాణం జరిగింది కానీ అక్కడ వంతెన నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సంగెం వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మనకోటి సురేష్, యువజన కాంగ్రెస్ నాయకుడు సిద్దిరాంయిడన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# మాటు కాలువకు గండి...నీట మునిగిన పంట పొలాలు

-నాసిరకం

మరమ్మత్తుల వల్లే గండి...!

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామ శివారులో రాళ్ళవాగు నుండి ఊట్‌పల్లి(కథలాపూర్ మండలం) వైపు ఉన్న మాటు కాలువకు గండి పడటంతో పంట పొలాలు నీట మునిగిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాళ్ళోకి వెళితే...కథలాపురం మండలంలోని ఊట్‌పల్లి చెరువు నింపడానికి, అలాగే కాలువకు ఇరువైపుల ఇరు గ్రామాల రైతుల పంట పొలాలకు నీరందించడానికి మాటు కాలువ నిర్మాణం గతంలో జరిగింది. గత ఏడాది వర్షాకాలం ఇట్టి కాలువకు గండి పడ్డ విషయాన్ని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు సందర్శించి సంబంధితాధికారులతో మరమ్మత్తుల విషయమై మాట్లాడటం జరిగింది. కాలువ మరమ్మత్తులు చేయడానికి రూ.1.90లక్షలు మంజూరు కావడంతో...సుమారు గత ఇరవై రోజుల క్రితం కాలువ మరమ్మత్తు పనులు చేసారని, ఇట్టి పనులు నాసిరకంగా చేయడంతో మళ్ళీ గండి పడి సుమారు 25 ఎకరాల్లో తమ పొలాలు నీట మునిగి పోయాయని రైతులు ఆరోపించారు. ఈ విషయమై సంబంధితా శాఖ ఏ శ్రీనివాస్‌ను 'ప్రభాతవార్త' ఫోన్‌లో వివరణ కోరగా...కాలువ మరమ్మత్తు పనులు ఇంకా పూర్తి కాలేదని, చుట్టుపక్క పొలాల్లో గల వర్షం నీరు



ప్రవాహంతోనే ఇలా జరిగిందని, వెంటనే మరమ్మత్తులు చేయిస్తానని పేర్కొన్నారు. ఏది ఏమైనా...మరమ్మత్తు పనులు జరిగేటప్పుడు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వరి నాట్లు వేసిన రైతుల పొలాలు మాత్రం నీట మునిగాయి.

## మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని పలు వార్డులలో మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్మి స్తున్న మరుగుదొడ్లను మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ మంగళ వారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, డ్రైనే జిలను పరిశుభ్రం చేసేటప్పుడు బ్లీచింగ్ పౌడర్‌ను వాడాలని వాసనరాకుండా చూసుకోవాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. టైల్స్ పై పేరుకుపోయిన చెత్తను యాసిడ్ ద్వారా తొలగించాలని ఆదేశించారు. విరిగిపోయిన నల్లాల స్థానంలో కొత్త నల్లాను ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా భాగ్యలక్ష్మి ఎన్నిక

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ఏఐటియుసి తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రెండవ మహాసభలు కరీంనగర్‌లో ఈనెల 22, 23 తేదిలలో కరీంనగర్ రెవెన్యూ గార్డెన్స్‌లో వేలాది మందితో ఘనంగా జరగా ఇట్టి మహాసభలకు జాతీయ నాయకురాలు విజయలక్ష్మి, రాష్ట్ర నాయకురాలు సాయిశ్వరి, కరుణకుమారి, సమ్మయ్య, పెల్ల దేవేందర్‌రెడ్డి, సీతామహాలక్ష్మి, కృష్ణకుమారి, అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవ్వగా కొత్త కార్యవర్గాన్ని



ఎను ్నకున్నారు. కాగా ఇట్టి కొత్త కార్యవర్గంలో మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్ వాసి అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న అంగరి భాగ్యలక్ష్మిని రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆమె ఎన్నిక పట్ల మెట్‌పల్లి ఏఐటియుసి నాయకులు ఎండి ఉస్మాన్, తోటి అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు, ఇతర నాయకులు అభినందనలు తెలిపారు. అనంతరం అంగరి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తనను రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర, జిల్లా నాయకులకు అభినందనలు తెలిపారు.

## రక్తదానం చేసిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఎల్లమ్మ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరమని ఫ్రెండ్ ్స వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఉదయ్‌కుమార్‌ని సంప్రదించగా జగ్గాసాగర్ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు, కొమొరెడ్డి కరంచంద్ ముఖ్య అనుచరుడు, మత ్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లికొండ ప్రవీణ్‌కు సమాచారం తెలుపగా స ్పందించిన ప్రవీణ్ వెంటనే బ్లడ్ బ్యాంక్‌కు వెళ్ళి మంగళవారం రక్తదానం చేశాడు. అత్యవసర సమయంలో 17వసారి రక్తదానం చేసిన పల్లికొండ ప్రవీణ్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు, ఫేషెంట్ బంధువులు, నాయకులు, స్నేహితులు అభినందించారు.

## ముస్లింలకు మంత్రి హరీషర్‌రావు భేషరత్‌గా క్షమాపణలు చెప్పాలి

-మెట్‌పల్లి మర్కజ్ ఇంతేజామి కమిటి మిల్లతే-ఎ-ఇస్లామియా అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ముస్లింలను ఫకీరులంటూ సంబోధించి అవమానించిన రాష్ట్ర మంత్రి హరీష్‌రావు వెంటనే క్షమాపణలు చెప్పాలని మెట్‌పల్లి మర్కజ్ ఇంతేజామి కమిటి మిల్లతే-ఎ-ఇస్లామియా అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా డిమాండ్ చేశారు. మంగళశారం పట్టణంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిఆర్ఎస్ నాయకులు ముస్లింలనుమభ్యపెట్టేందుకు కొత్త పథకాలను తెస్తున్నారని ఆరోపించారు. 12శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి తొమ్మిదేళ్ళు గడుస్తున్నా ముస్లిం రిజర్వేషన్ల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం అంటిముట్టన్నట్లుగా వ్యవహరి స్తుందని ఆరోపించారు. ప్రభుత్వం మైనార్టీలకు కుట్టుమిషన్ల ఆశచూపి మరోసారి మోసం చేయాలని చూస్తున్నారాని అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్టణంలో షాదీఖానా పనులు నత్తనడకనసాగుతున్నాయని ఆరోపించారు. అదే విధంగా పలు కార్యక్రమాల్లో మైనార్టీ నాయకులకు సరైన గుర్తింపు ఇవ్వకుండా వారి రాజకీయ ఎదుగదలను అణిచివేస్తున్నారాని విమర్శించారు. ముస్లిం ప్రజాప్రతిధులపై చూపుతున్న వివక్షపై నిలదీస్తామని హెచ్చరించారు. ముస్లింలను ఓటు బ్యాంక్ కోసమే తప్ప వారి సంక్షేమం పట్ల సవితి ప్రేమ చూపుతున్న బిఆర్ఎస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మర్కజ్ ఇంతేజామి కమిటి మిల్లతే-ఎ-ఇస్లామియా ఉపాధ్యక్షుడు షేక్ సాదక్ హుస్సేన్, మహ్మద్ సమియోద్దిన్, మైనార్టీ నాయకులు రహీమోద్దిన్, మహ్మద్ ఫెరోజ్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌లకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇవ్వాలి

-బిఎస్పి జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



జర్నలిస్ట్‌లకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిఎం కెసిఆర్ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇస్తామని చెప్పి ఇప్పటిదాకా ఇవ్వలేదన్నారు. అలాగే వారికి హెల్త్‌కార్డులను అందించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో వారి పిల్లలకు ఉచితంగా విద్య అందించేలా జీవో జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు రాములు, లక్ష్మణ్, ప్రభాకర్, తదితరులున్నారు.

## ముగ్గురు మట్కా నిందితుల అరెస్ట్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

సోమవారం ఉదయం స్థానిక ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని తాంసి బస్టాండ్ ఏరియాలో మట్కా ఆడుతున్నారనే జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డికి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇన్‌చార్జి సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ జె. కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సీసీఎస్ బృందం దాడి చేయగా ముగ్గురు నిందితులు మట్కా నిర్వహిస్తుండగా పట్టుబడ్డారని తెలియజేశారు. నిందితుల వివరాలు వసీం అత్తర్, కనక సంతోష్, ఎస్కే జలీల్ ఈ ముగ్గురిని అరెస్ట్ చేసి ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ అశోక్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు రూ.4530 నగదు, మట్కా చిట్టీలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో సీసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



బడుగు, బలహీన వర్గాలకు అభివృద్ధికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ కమిటీ సభ్యురాలు గెడం సుమన్ దేవురావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ సభ్యులను శాలువాతో సత్కరించి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. ఈసందర్భంగా గెడం సుమన్‌బాయి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ హక్కుల సాధనకు బాబా సాహెబ్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. ఆ మహనీయుడి సిద్ధాంతాలను ఆచరణలో ఉంచాలన్నారు. బహుజనుల హితం కోసం ఆ మహనీయుడు చేసిన త్యాగం మరువలేనిదన్నారు. నేటి యువత బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల గౌరవ అధ్యక్షుడు కాంబ్లే మారుతి, అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్, ప్రధాన కార్యదర్శి వాఘ్మారే కాంరాజ్, ఉపాధ్యక్షుడు పవార్ శివాజీ, కోశాధికారి కాంబ్లే సునీల్, కార్యదర్శి వాఘ్మారే సూర్యకాంత్, ఖానాపూర్ నియోజక వర్గ భీం ఆర్మీ అధ్యక్షుడు పరత్వాగ్ దత్త, బీఎస్పీ ఖానాపూర్ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు వావల్కర్ శివాజీ, జడ్పీఎస్ఎస్ పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కాంబ్లే బాపురావు, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు కాంబ్లే అతిష్‌కుమార్, మాజీ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి పవార్ రామారావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మోరే దిలీప్, మాజీ ఎంపీటీసీ భవాలే సత్యానంద్, మాజీ ఉప సర్పంచ్ మస్కే రాజవర్ధన్, వార్డు సభ్యులు తికాటే నాగరాజ్, భీం మండల అధ్యక్షులు సూర్యవంశీ ఉత్తం, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పరవళ్లు తొక్కుతున్న మూలవాగు ప్రాజెక్ట్ మత్తడి

**-ఎడతెరపిలేకుండా కురుస్తున్న ముసురు -మూలవాగు ఉధృతికి నీట మునిగిన కాజ్‌వేలు**
**-కొండాపూర్-వెంకట్రావుపేట పెంటి వాగుపై కొట్టుకుపోయిన రోడ్డు -పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు**

కోనరావుపేట,ప్రభాతవార్త





ఎడతెరపి లేకుండా కురుస్తున్న ముసురుకు కోనరావుపేట మండలానికి ప్రధాన జలాశయమైనా నిమ్మపల్లి మూలవాగు మత్తడి నుంచి నీరు పరవళ్లు తొక్కుతొంది.ఈ సీజన్‌లో రెండు రోజులుగా కురుస్తున్న వానలకు ఎగువ ప్రాంతాల కాల్వల ద్వారా వరద నీరంతా వచ్చి మూలవాగుకు వచ్చి చేరింది.ప్రాజెక్ట్‌లోకి నీటి సామర్థ్యంకు మించి నీరు వచ్చి చేరడంతో మంగళవారం తెల్లవారు జామున నుంచి నీరంతా మత్తడి దూకింది. ఈ దృశ్యాన్ని వీక్షించేందుకు చుట్టు పక్కల జనాలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎడతరేపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మూలవాగు ప్రవహించడంతో బావుసాయిపేట-వెంకట్రావుపేట కాజ్‌వే పూర్తి మునిగిపోయింది. అదేవిధంగా మామిడిపల్లి-నిజామాబాద్ గ్రామాల మధ్య ఉన్న మూలవాగు పై కాజ్‌వే పూర్తిగానీటమునిగింది. కొండాపూర్-వెంకట్రావుపేట గ్రామాల వద్ద పెంటి వాగు పై ఉన్న తాత్కాలిక రోడ్డు కాస్త కొట్టుకుపోయింది. కోనరావుపేట మండలం నుంచి సిరిసిల్లకు వెళ్లె ప్రధాన రహదారి పై కొలనూర్ గ్రామ శివారులో చెట్టు పడిపోవడంతో రాకపోకలకు గంటల తరబడి అంతరాయం ఏర్పడింది. దీంతో మండల ప్రజలు ఇబ్బందులు పడ్డారు.మూలవాగు పరివాహక గ్రామాలకు ఇతర గ్రామాలతో రాకపోకలకు పూర్తిగా నిలిచిపోయాయి. మూలవాగు ఉధృతంగా ప్రవహించడంతో మండల కేంద్రానికి సైతం ఈ గ్రామాల ప్రజలకు సంబంధాలు తెగిపోయాయి. గతంలోనే వర్షాలకు ఇలాంటి పరిస్థితి నెలకొన్నప్పటికి, ముందస్తు చర్యలు అధికారులు తీసుకోకపోవడంతో పరివాహక గ్రామాల ప్రజలకు వాన కాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా వాన కాలంలో మండల ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలకు కోరుతున్నారు.

# ప్రజలకు చేరువలో కార్పోరేట్ వైద్యం

**-ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్**
**-30పడకల ఆస్పత్రి కోసం**
**రూ.9కోట్ల నిధుల మంజూరు**

ప్రభాతవార్త ఇల్లంతకుంట:



మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకే కార్పోరేట్ స్థాయిలో 30 పడకల ఆస్పత్రిని నిర్మిస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సీఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్,హరీష్‌రావుల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే డా.రసమయి మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలానికి రూ.9కోట్లతో 30 పడకల ఆస్పత్రి మంజూరు కోసం జీవో విడుదలవడం మంత్రి కేటిఆర్ బర్త్‌డే కానుకగా భావిస్తున్నామన్నారు. కార్పోరేట్ స్థాయిలు అందించే వైద్యాన్ని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికే అన్ని హంగులతో కూడిన మౌళిక సదుపాయలు,అత్యాధునిక పరికరాలతో కూడిన వైద్యసేవలు అందిస్తామన్నారు. టెండర్‌వర్క్ రాగానే మంత్రి కేటిఆర్,హరీష్‌రావు, బోయినపల్లి వినోద్‌కుమార్ గార్లచే ఆస్పత్రి శంఖుస్థాపన చేస్తామన్నారు. సిద్దిపేట నుండి ఇల్లంతకకుంట వరకు ఫోర్‌లైన్ రోడ్ల సర్వే పనులు జరుగుతున్నాయని, త్వరలోనే పనులు పూర్తవుతాయని అన్నారు.రానున్న రోజుల్లో ఇల్లంతకుంట మండలం పర్యాటక కేంద్రంగా మారుతుందని ఇప్పటికే మిడ్‌మానేరు, అన్నపూర్ణ ప్రాజెక్టులు నిండుకుండలా ఎండడంతో రైతులు అనందంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ సిద్దం వేను, ఎంపీపీ వుటుకూరి వెంకటరమణరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పల్లె నర్సింహరెడ్డి, ప్రభుత్వ వైద్యులు రమేష్, శరణ్య,సర్పంచ్‌లు కూనబోయిన భాగ్యలక్ష్మిబాలరాజు,ఎలుక పద్మ,తూంకుంట శ్రీలతనరేందర్‌రెడ్డి,కట్ట వెంకట్‌రెడ్డి, ఎంపీటీసి వోగ్గు నర్సయ్య,చెటుకు రాజిరెడ్డి,గుడిసే అయిలయ్య,కూనబోయిన రఘు, గోడుగు హరికకుమార్,సలీం, తెలంగాణ శ్రీనివాస్, ఉస్మాన్,కోమిరే శ్రీనివాస్,తిప్పారపు శ్రీనివాస్, మామిడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ మారణకాండకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణం

గోదావరిఖని, ప్రభాతవార్త.



మణిపూర్ మారణకాండకు కేంద్రంలోని బిజెపి, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని పౌర హక్కుల సంఘం సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి అన్నారు. మంగళవారం గోదావరిఖని మున్సిపల్ కూడలి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మాన సమాజం ఉక్కిరి బిక్కిరి అయినట్లుగా మణిపూర్‌లో మహిళలపై అత్యాచారాలు, నగ్నంగా ఊరేగించడం, గృహదహనాలు, హత్యలకు బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మత విద్వేషాలే కారణమని అన్నారు. మైతిలకు మణిపూర్ రాష్ట్ర సర్కారు అండదండలతోనే మోడీ ప్రోద్భలంతో ఈ ఊచకోత సాగిందని అన్నారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం, ప్రజా సంఘాల నాయకులు శ్రీపతిరాజగోపాల్, పుల్ల సుచిరిత, నార వినోద్, బొడ్డుపల్లి రవి, బండారి రాజలింగయ్య, వై.లెనిన్, బాలసాని రాజయ్య, ఈ.నరేష్, కోడిపుంజుల జ్యోతి, తోకల రమేష్, ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, మాదాసి రామ్మూర్తి, ముడిమడుగుల మల్లయ్య, పోరెడ్డి వెంకటరెడ్డి తదితరులున్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో బెస్ట్ ఫ్రమ్ వేస్ట్ ఎగ్జిబిషన్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని గాయ త్రి విద్యా నికేతన్‌కు చెందిన 8, 9వ తరగతి విద్యార్థులు సాంఘీక శాస్త్ర ప్రాజెక్ట్‌లో భాగంగా పనికి రాని వస్తువులను ఉపయో గించి పనికి వచ్చే వస్తువుల తయారీ (బెస్ట్ ఫ్రమ్ వేస్ట్) అనే అంశానికి సంబంధించి పలు వస్తు వులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పనికి రాని ప్లాస్టిక్ బాటిల్స్, అట్టముక్కలతో తయారు చేసిన పలు వస్తువులు అందరినీ అబ్బుర పరిచాయి. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నిత్య జీవితంలో మనం ఉపయోగించకుండా వ్యవర్థంగా పడేసే వస్తువులతో ఇలా ఉపయోగకరమైన వస్తువులను తయారు చేయవచ్చనే ఆలోచన చేసి పలు ఉపయోగకర వస్తువులను తయారు చేసిన విద్యార్థినీ, విద్యార్థులను, ప్రోత్స మించిన సోషల్ టీచర్ సునీతను అభినందించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన పెన్ స్టాండ్స్, ఫ్లవర్ వాజ్‌లు, పేపర్ బ్యాగులు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, పీఈటి నవీన్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## సిఎం కేసీఆర్, మంత్రులు కేటిఆర్, హరీష్ రావు, ఎమ్మెల్సీ కౌశిక్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం

వీణవంక, ప్రభాత వార్త:



విఆర్‌ఏ లకు పే స్కేల్ అమలు చేస్తూ వారిని రెగ్యులరైజ్ చేయడం పై విఆర్‌ఏ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఎం కేసీఆర్, మంత్రులు కేటిఆర్, హరీష్ రావు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి టపకాయలు పేల్చారు. ఈ సందర్భంగా విఆర్‌ఏ ల జేఏసి మండల అధ్యక్షుడు దుబాసి ప్రదీప్ మాట్లాడుతూ.... విఆర్‌ఏ ల సమస్యలను గుర్తించి పే స్కేల్ అమలు చేసి తమ జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. తమ కుటుంబాలకు సిఎం కేసీఆర్ కు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఏలు దాసారపు రవీందర్, వొరెం చందర్, తిరుపతి, శ్రీనివాస్, దిలీప్, సుజాత, భాను ప్రసన్న, సుధాకర్, వర్ష, వీరస్వామి, ప్రభాకర్, చొక్కయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## జులై 27న ఖాళీలు భర్తీకి డెమో ఇంటర్వ్యూ నిర్వహణ

**జిల్లా సమన్వయ అధికారి ఎం.మంజూల**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జులై 27న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు డెమో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు, అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని టిఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ జిల్లా సమన్వయ అధికారి ఎం.మంజూల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని మల్లాపూర్, గర్రెపల్లి, నంది మేడారంలోని తెలంగాణ సాంఘిక, సంక్షేమ గురుకులాలలో ఖాళీగా ఉన్న 5 జూనియర్ లెక్చరర్ పోస్టులకు, 1 పిఈటి పోస్టులలో పార్ట్ టైంగా చేసేందుకు ఖాళీల భర్తీకై జులై 27న ఉదయం 10గంటలకు డెమో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ లెక్చరర్ పోస్టుకు పిజి, బిఈడి చేసిన వారు పీఈటి పోస్టుకు బిపి, ఈడి అర్హత ఉన్న వారు అర్హులని, ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత సర్టిఫికేట్లతో జులై 27న ఉదయం 10గంటలకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు రామగుండంలో నిర్వహించనున్న ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఎం.మంజూలతెలిపారు.

## జిఎంను కలిసిన జిఎం ఎస్టేట్స్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్‌ను జిఎం కార్యాలయంలోని ఛాంబర్‌లో జిఎం ఎస్టేట్స్ కార్పొరేట్ డి.రవిప్రసాద్ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా సమావేశమై ఆర్జీ 2 ఏరియాకు సంబంధించిన ఎస్టేట్స్ వ్యవహారాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు ఓసిపి 3 విస్తరణలో భాగంగా పెద్దంపేట గ్రామానికి సంబంధించిన భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, గ్రామానికి సంబంధించిన ఇతర సమస్యల గురించి చర్చించారు. త్వరితగతిన భూసేకరణ పనులు పూర్తి చేసి ఉత్పత్తికి అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ఎస్టేట్స్ విభాగం అధికారులకు సూచించారు. సమావేశంలో సీనియర్ ఎస్టేట్స్ అఈధికారి సునీత, ఎస్టేట్స్ అధికారి సురేష్ బాబు తదితరులున్నారు.

# కల్లిబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వ ప్రజాప్రతినిధులు

**-వరదల భారి నుండి భద్రాద్రిని కాపాడడానికి నిపుణుల కమిటీని వేయకపోవడం బాధాకరం**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య**



భద్రాచలం, ప్రభాతవార్త :

కల్లిబొల్లి మాటలతో భద్రాచలం ప్రజలను రాష్ట్ర ప్రభుత్వ ప్రజాప్రతినిధులు మభ్యపెడుతున్నారని, గత సంవత్సరం వరదల ముప్పును దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి వరకు కూడా గోదావరి వరద ప్రబావిత ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికై నిపుణులైన కమిటీని కూడా వేయలేదని, ఇందంతా ప్రజలు గమనిస్తున్నారని భద్రాచలం శాసనసభ్యులు మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య అన్నారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని గోదావరి కరకట్ట నుండి గోదావరి వరద ప్రవాహాన్ని, స్లూయిస్‌ల వద్ద మోటార్ల ద్వారా వర్షపునీటిని గోదావరి నదిలోకి లిఫ్ట్ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాచలం ప్రాంతానికి ఉన్న ముప్పుపై ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి భద్రాచలం పట్టణంపై ఎటువంటి చిత్తశుద్ధి లేదని, భద్రాచలం పట్టణానికి సీఎం కేసిఆర్ గతంలో ఇచ్చిన హామీలు రూ.100 కోట్లు, రూ.1000కోట్లు ఏవి కార్యరూపం దాల్చలేదని ఇటువంటి పనికిరాని హామీలు ఇచ్చుకుంటూ తిరుగుతున్న ఈ ప్రభుత్వానికి సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెప్పేరోజులు ఎంతో దూరంలో లేవని శాసనసభ్యులు పొదెం వీరయ్య అన్నారు. అదేవిధంగా భద్రాచలం పట్టణానికి శాశ్వత పునరావాస కేంద్రాలు, ముంపు భారినపడుతున్న ప్రజలందరికి సొంత ఇంటి నిర్మాణానికి చేయూత, భద్రాచలం పట్టణాన్ని శాశ్వతంగా వరదల భారి నుండి కాపాడటానికి నిపుణులైన కమిటీ చూపించిన పనులు చేయించుటకు నిధులు కేటాయించకపోవడం, సహకరించకపోవడం తీవ్ర బాదాకరమని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు మొదటి ప్రమాద హెచ్చరిక అయిన కూడా 43 అడుగుల గోదావరికే భద్రాచలం పట్టణం వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారే తప్ప గత గోదావరి వరదలో ప్రాణాలకు తెగ్గించి విధులు నిర్వహించిన గజ ఈతగాళ్ళకు కూడా డబ్బులు ఇచ్చే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదని, దీనిని బట్టి వరదలపై ఉన్న భాధ్యత తేటతెల్లమవుతుందని అన్నారు. అనంతరం నన్నపనేని మోహన్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. పునరావాస కేంద్రంలోని ప్రజలకు అందుతున్నటువంటి సహాయక చర్యలపై ఆరా తీశారు. అదేవిధంగా నిర్మాణంలో ఉన్నటువంటి డబుల్‌బెడ్‌రూం ఇళ్ళను కూడా ఇంకా ముంపు భారిన పడిన ప్రజలకు కేటాయించకపోవడం చాలా బాధాకరమని మండిపడ్డారు. వీరి వెంట జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.తెల్లం వెంకట్రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ల నరేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, బందం శ్రీనివాస్‌గౌడ్, నవాబ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎడాది ప్రదీప్, చింతిర్యాల సుధీర్,సరెళ్ల వెంకటేష్, రాసమళ్ళ రాము, పండాల సరిత, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె మంగళవారంకి 20 రోజులు అవుతుంది. సారపాక పంచాయతీ కార్యదర్శి మహేష్ పోటీ కార్మికుల్ని తీసుకొచ్చి రోజుకి రూ.వెయ్యి, భోజనాలు, చార్జీలు ఇచ్చి పని చేయించటానికి ప్రయత్నం చేస్తున్నారు. సమ్మె చేస్తున్న కార్మికులు పోటీ కార్మికుల్ని అడ్డుకున్నారు. ఆంధ్ర రాష్ట్రం నుండి గుంటూరు జిల్లా బాపట్ల నుంచి 50 మందిని తీసుకొచ్చి, అదేవిధంగా రెడ్డిపాలెం గ్రామం నుండి 30 మందిని తీసుకొచ్చి రోజుకి రూ.1000 ఇస్తామని, పనులు చేపట్టాడనికి ప్రయత్నం చేస్తున్నాడని, మంగళవారం జోరు వర్షంలో పంచాయతీ కార్మికుల సమ్మె కార్మికులందరూ అడ్డుకొని పనిచేయకుండా నిలువరించడం జరిగింది. పంచాయతీ కార్మికులకు అండగా బూర్గంపహాడ్ సిపిఎం పార్టీ మండల కమిటీ అండగా ఉంటుందని మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. 40 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులకు రోజుకి రూ.300లతో చేపిస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చారు కాంట్రాక్టు సిస్టం ఉండదని, పర్మెంటు చేస్తామని, గతంలో హామీ ఇచ్చిన వాటిని నెరవేర్చాలని డిమాండ్‌తోటి శాంతియుతంగా నిరవధిక సమ్మె చేస్తున్న కార్మికుల్ని రెచ్చ గొట్టే విధంగా గ్రామపంచాయతీ కార్యదర్శి పోటీ కార్మికులతోటి కార్మికులను కొట్టించాలని చూస్తున్నారని, రకంగా కొంతమంతి వీధి రౌడీల్లాగా ట్రాక్టర్లతో కూడా తొక్కిస్తామని కూడా కార్మికులపై దాడి చేసే విధంగా గ్రామపంచాయతీ కార్యదర్శి చేస్తున్నారని అలాంటి విధానాన్ని మానుకోవాలని లేకపోతే కార్మికులు ఎట్టి పరిస్థితుల్లో భయపడే పరిషత్ లేదని, సమ్మె విచ్చునం చేయాలని చూస్తే ఎంత కాడికైనా పోరాటానికి ముందుకు వస్తారని కూడా ఈ సందర్భంగా తెలియజేశారు. సూపర్వైజర్ యాకోబు, సతీష్‌రాజు, బత్తుల ఏడుకొండలు, పద్మ, రాధా, సునీత, నాగమణి, స్వరూప, సువాలి, పొన్నం బాబు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువలు నిర్మించండి

కరకగూడెం,ప్రభాతవార్త:

కరకగూడెం మండలం చిరుమళ్ల పంచాయితీ పొలకమ్మకతోగు గ్రామంలో డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పినపాక నియోజకవర్గం నాయకులు చందా మధు అన్నారు.మంగళవారం ఆయన పోలకమ్మతోగు గ్రామాన్ని సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడారు.ఎడతెరిపి లేని వర్షాలకారణంగా గ్రామలంలో మురుగునీరు నిలిచి దోమలు,రకరకాల కీటకాలతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు.అధికారులు స్పందించి వెంటనే డ్రైనేజీ పనులు ప్రారంభించాలని కోరుతున్నారు..

**వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తాం**
**పాయం నర్సింహారావు సర్పంచ్ చిరుమళ్ల పంచాయితీ.**

ప్రభుత్వం విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు చొరవతో చిరుమళ్ల పోలకమ్మతోగు గ్రామాలకు అబివృద్ధి పనులలో భాగంగా ఎస్‌డిఎస్ నిధులతో డ్రైనేజీ కలువలు గతనెలలోనే మంజురయ్యాయి కాని కాంట్రాక్టర్స్ ఎవరు ముందుకు రాకపోవడం,ఇంతలోనే వర్షాలు రావడంతో పనులు జాప్యమవుతున్నాయి.వర్షాలు తగ్గగానే పనులు ప్రారంభిస్తాము.

# దాడి ఘటనలో వ్యక్తి మృతి

చర్ల ప్రభాతవార్త:

ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చర్లలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అంబేద్కర్ నగర్‌కి చెందిన చిప్పనపల్లి నాగేంద్రబాబుకు, కనుకు సంతోష్‌కు ఇటీవల ఘర్షణ జరిగింది. దీంతో రాత్రి సమయంలో చిప్పనపల్లి నాగేంద్రబాబు ఇంటికి వెళ్లిన కనుకు సతీష్ రోకలి బండతో నాగేంద్రబాబు తలపై కొట్టడంతో రక్తపు మడుగులో నాగేంద్రబాబును చూసిన అతని భార్య కేకలు పెట్టడంతో ఇంటి పక్కల వారు, కుటుంబ సభ్యులు వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. గాయపడ్డ వ్యక్తిని పరిశీలించిన వైద్యాధికారులు పరిస్థితి విషమంగా ఉందని సూచించడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# పంచాయతీరాజ్ కమీషనర్‌ను కలిసిన జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత దపంతులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

పంచాయతీరాజ్ కమీషనర్ కార్యాలయంలో సోమవారం పంచాయతీరాజ్ కమీషనర్ హనుమంత రాముని జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, మండలంలో ఉన్న పలు సమస్యల గురించి వివరించడం జరిగింది. ప్రత్యేకంగా రోడ్లు, డ్రైన్లు ఇతర సమస్యల గురించి వివరించారు. ఈ విషయంలో కమీషనర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

**-ఐటిసి ఎంఎస్‌కే వాష్ ఆధ్వర్యంలో నూతన ప్రహరీ గోడ ప్రారంభోత్సవ కార్యక్రమం**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



. ఐటిసి ఎమ్మెస్ కే వాష్ ఐ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలలకు మౌలిక వసతుల సదుపాయంలో భాగంగా భద్రాచలం మండలం సుభాష్ నగర్ కాలనీలో నూతన ప్రహరీ గోడ, నూతన వాష్ స్టేషన్ నిర్మాణం చేయడం జరిగింది. నూతన ప్రహరీ గోడ నిర్మాణానికి 80 శాతం ఐటిసి ఎమ్మెస్‌కే వాష్ ప్రోగ్రాం వారు, కాంట్రిబ్యూషన్ 20 శాతం, వాష్ స్టేషన్ 80 శాతం ఎమ్మెస్‌కే వాష్ ప్రోగ్రాంవారు 20 శాతం ఎస్ఎంసి వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఎం ఉషారాణి మాట్లాడుతూ.. ఈ పాఠశాలకు స్థలదాత సరళకి కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల మౌలిక వసతుల సదుపాయంలో భాగంగా ఐటిసి ఎంఎస్‌కే వాష్ ప్రోగ్రాం వారు పాఠశాలలో పిల్లలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ నూతన ప్రహరీ గోడ వాష్ స్టేషన్ నిర్మించినందుకు అదేవిధంగా 2019-2020 సంవత్సరంలో పాఠశాల తరగతి గది నిర్మాణం, టాయిలెట్లు నిర్మించారని తెలియజేశారు. మా పాఠశాలలో విద్యార్థులకు ఐటిసి వారు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నారని అని తెలియజేశారు. మా పాఠశాలలో విద్యార్థులకు ఇంతటి మంచి సదుపాయాలు కల్పిస్తున్నందుకు ఐటిసి ఎమ్మెస్‌కే వాష్ ప్రోగ్రాం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ప్రాజెక్ట్ మేనేజర్ జయప్రకాష్, ఎంఈఓ మాట్లాడుతూ.. ఐటిసి ఎమ్మెస్‌కే వాష్ ప్రోగ్రాం వారు భద్రాచలం దుమ్ముగూడెం బూర్గంపహాడ్ మండలాలలో ప్రభుత్వ పాఠశాలలో అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని, అదేవిధంగా ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని, పేద విద్యార్థులకు అండగా నిలబడుతున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థలదాత పోతుల సరళ, మండల విద్యాశాఖ అధికారిని సున్నం సమ్మయ్య, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎమ్మెస్‌కే ప్రాజెక్ట్ మేనేజర్ జయప్రకాష్, ప్రాజెక్టు ఆఫీసర్ సుచిత్ర, వాష్ ప్రోగ్రాం ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయ్‌రాజ్, ఐటిసి ఇంజనీర్ సుబ్బయ్య, జగదీష్ కాలనీ ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాసరావు, బెక్కంటి శ్రీనివాసరావు, ధనలక్ష్మి, సువర్ణదీప, ఉమాదేవి, ప్రసన్న, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవోపేతంగా సుదర్శన హోమం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:

భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మంగళవారం చిత్తనక్షత్రం సందర్భంగా స్వామివారికి అత్యంత వైభోవపేతంగా సుదర్శన హోమం నిర్వహించారు. ప్రతినెల చిత్తనక్షత్రం సందర్భంగా స్వామివారికి సుదర్శన హోమం ఆనవాయితీ. అంతేకాకుండా మంగళవారం స్వామివారికి తిరునక్షత్రం రావడం విశేషం. ఈ సందర్భంగా సుదర్శన హోమంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి రమాదేవి పాల్గొనడం జరిగింది.



# భక్తి శ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లిజాతర

**-అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్న భక్తులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిదిలోని లక్ష్మీనగరం గ్రామంలో గల శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర (పండుగ)ను మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయాన్నే మహిళలు మంగళస్నానాలు ఆచరించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటల నుండి అమ్మవారి ప్రతిరూపాలైన గరగలను తలపై ఉంచుకుని ఊరేగింపుగా గ్రామంలోని గడప గడపకు వెళ్ళారు. తమ గడప వద్దకు వచ్చిన అమ్మవార్లకు భక్తులు ప్రసాదాలు సమర్పించుకున్నారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, నృత్యాల నడుమ గ్రామం నుండి ఊరేగింపుగా భక్తజనసందోహంతో వెళ్ళి గ్రామశివారులో ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి చెట్టు వద్ద అఖండ దీపాన్ని ఉంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యుడు గుడ్ల శ్రీనివాసరెడ్డి, గుడ్ల తాతారావు, దల్లి హరిబాబు, రాజు, డింగి రాంబాబు, అప్పన్న, మద్ది రాము, పలువురు గ్రామపెద్దలు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లోని సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలి

## -మేయర్ పూనుకొల్లు నీరజ



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానల వల్ల ఖమ్మం మున్నేరు నీటిమట్టం పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు సహాయ చర్యలకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం సిద్ధమైంది. మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, కమిషనర్ ఆదర్శ్ సురభి, ఎమ్మార్వో శైలజలతో కలిసి మంగళవారం సాయంత్రం మున్నేరు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. ముంపు ప్రాంతాల్లోని సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని మేయర్ అధికారులకు సూచించారు. వెంకటేశ్వర్ నగర్, బొక్కలగడ్డ ప్రాంతాలలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఖమ్మం నయాబజార్ కళాశాలలో కావాల్సిన సహాయ చర్యలను చేపట్టారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ బాధితులకు శిబిరాలను ఏర్పాటు చేసి, అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నారని మేయర్ అన్నారు. రాత్రికి సుమారుగా 20 అడుగుల వరకు వరద ఉధృతి పెరుగుతుంది. కనుక ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. వారితోపాటు కార్పొరేటర్ మాటేటి అరుణ నాగేశ్వరరావు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హార్వెస్ట్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై అవగాహన

**ఖమ్మం విద్యావిభాగం, జూలై 25, ప్రభాతవార్త :**



విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ప్రజాస్వామ్య పద్ధతులలో విద్యార్థి నాయకులను ఎన్నుకోవడానికి తమ విద్యాసంస్థల్లో ప్రతి సంవత్సరం విద్యార్థి ఎన్నికలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరానికి ఈవీఎం, ఓటింగ్‌పై అవగాహన పెంపొందించేందుకు విద్యార్థి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని హర్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పీ రవి, మారుత్, ప్రిన్సిపల్ ఆర్ పార్వతిరెడ్డి తెలిపారు. మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఎన్నికలను నిర్వహించారు. ఎలక్షన్ కమీషనర్‌గా సీనియర్ ఉపాధ్యాయులు సోషల్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వీఎస్ఎన్ మూర్తి, ఉపాధ్యాయులు, సెక్యూర్టీగా ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.



# మూడు రోజుల పాటు జిల్లాకు భారీ వర్ష సూచన

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా

**కొత్తగూడెం, జూలై 25 - ప్రభాతవార్త:**
మూడు రోజుల పాటు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ సూచన మేరకు ప్రజలు, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా అన్నారు. ఈ మూడు రోజుల పాటు వాతావరణ శాఖ మోడల్ ఆరెంజ్ అలర్ట్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజలు పొంగి పొర్లుతున్న వాగులు దాటొద్దని చెప్పారు. పొంగే వాగులపై రవాణా సేవలు నిలిపివేయాలని చెప్పారు. నిండు కుండల ఉన్న జలాశయాలను వీక్షించడానికి అవకాశం లేకుండా నియంత్రణ చేయాలని అన్నారు. రహదారులపైకి నీరు చేరిన ప్రాంతాల్లో రవాణా సేవలు నిలిపివేయాలని ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. రహదారులపై పడిన చెట్లు తక్షణమే తొలగించాలని, ప్రజా రవాణాను పునరుద్ధరించాలని చెప్పారు. ఎడతెరిపి లేకుండా వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉందని, అలాంటి వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. అత్యవసర సేవలకు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 08744-241950 కంట్రోల్ రూమ్‌కు కానీ, వాట్సాప్ నంబర్ 9392919743కు మెసేజ్ కానీ వీడియో కానీ చేయాలని చెప్పారు. కొత్తగూడెం, ఆర్డీవో కార్యాలయంలో 9392919750, భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో 08743-232444, వాట్సాప్ నంబర్ 7981219425లకు మెసేజ్ లేదా వీడియో పంపాలని చెప్పారు. 24 గంటలు పని చేసే విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములకు ఫోన్ చేయాలని, ప్రజలకు సూచించారు. వర్షాలకు పశువులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని, మేతకు బయటకు వదలకుండా ఇంటి వద్దనే ఉంచి రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు.

# 18వ డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించండి

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
(ముస్తాఫానగర్) 18వ డివిజన్ సీతారంనగర్ రోడ్ నెంబర్.2 నిమ్మతోటకు చెందిన ప్రజందరూ కలిసి మా ప్రాంత పరిధిలోని తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ కార్పొరేషన్ ఖమ్మం కమీషనర్‌కు వినపతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సీతారాంనగర్ రోడ్ నెం.2 మెయిన్ రోడ్డు వద్ద పెద్దపెద్ద గుంతలుఏర్పడి ఇబ్బందికరంగా ఉన్నదని, మెయిన్ రోడ్డు నుండి కింది వరకు గల సీసీ రోడ్డు చాలా చోట్ల పగిలిపోయిందని, మా ప్రాంతంలో గల పెద్ద మురికి కావుల సుమారు 2 కిలోమీటర్ల దూరం నుండి వచ్చే డ్రైనేజీ వాటర్ వెళ్ళే కాలువ, నిమ్మతోట ఆర్సీ వద్ద క్రింది వైపుకు కూలిపోయి చాలా కాలం అవుతుందని, మా ప్రాంతంలో గల అన్ని రోడ్లలో గల గృహ నిర్మాణాలు జరిగిన ఉన్నా ఇంతవరకు సైడ్ కాలువలు నిర్మాణం చేయకపోవడంతో ఎక్కడ నీళ్ళు అక్కడే ఆగి చాలా ఇబ్బందికరంగా ఉందని, మెయిన్ రోడ్డు నుండి మా ప్రాంతంలో అన్ని రోడ్లకు ఇరువైపులా చెట్లు, ర్యాంప్‌లు ఉన్నవని, ఇక్కడ 30 అడుగుల రోడ్డు అందుబాటులో లేక వాహనదారులకు ఇబ్బంది కరంగా మారిందని వాపోయారు. అదేవిధంగా మా ప్రాంతంలో విద్యుత్ లైన్‌లు సక్రమంగా లేవని, విద్యుత్ స్థంబాలు కొన్ని రోడ్లపైన శిథిలావస్థకు చేరి



ప్రమాదకరంగా ఉన్నవని, మిషన్ భగీరథ సొంత మున్సిపల్ వాటర్ వైపు లైన్‌లు చాలా చోట్ల లీకేజీ ఏర్పడి మంచి నీటిలో మురికి నీరు కలిసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా చోట్ల ఓపెన్ ప్లాట్‌లు, నిరుపయోగమైన చెట్లు, డ్రైనేజీ వాటర్ లీకేజీ కలదని, దీని వలన మురికి నీరు అక్కడి ఆగి ప్రాంత ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నదని, పోలీసు లైన్ నుండి తాటికొండ అపార్ట్‌మెంట్‌కు వెళ్ళే మార్గమధ్యలో కొంతదారి ఉండేదని, దానిని మూసివేయడం జరిగిందని, కావున దానిని సర్వే చేయించి పునఃరుద్ధరించాలని కోరారు. మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరించే వాహనములు మా ప్రాంతంలోని అన్ని రోడ్లకు రావడం లేదని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలియజేశారు.




# ఆగష్టు 4న జరిగే కార్మిక గర్జనను జయప్రదం చేయండి

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**




ఖమ్మం నగరంలో 28,29 మున్సిపల్ డివిజన్‌ల మంగళవారం తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షులు జీ.రామయ్య ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ .. ఆగష్టు 4న హైద్రాబాద్‌లో జరిగే కార్మిక గర్జనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల శ్రమతో పట్టణం పరిశుభ్రంగా ఉంటూ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయకపోవడం శోచనీయమని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 65 వేల మంది మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, ప్రతి రోజు సూర్యుని కంటే ముందు లేని ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు పెంచకపోవడం, పర్మినెంట్ చేయకపోవడం శోచనీయమని ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులకు కేసిఆర్ ప్రభుత్వం దశాబ్ధ ఉత్సవాల సందర్భంగా సఫాయ్ అన్న నీకు సలాం అంటూ రూ.1000లు పెంచుతూ ఈ నాటికి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పర్మినెంట్ కార్మికుడికి ఇచ్చే జీతంతో 10 మంది కాంట్రాక్టర్‌లు కార్మికులు పనిచేస్తున్నారని వారు ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు కార్మిక చట్టాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. కార్మికులను కుర్చీ వేయడానికి, పారిశుద్ధ్య పనులు చేయించుకోవడానికి వాడుకున్నారు తప్ప బంగారు తెలంగాణలో వారి బతుకులలో మార్పు రాలేదని మండిపడ్డారు. సంఘటిత అసంఘితంగా కార్మికుల సమస్యల సాధన కోసం ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ ఆగష్టు 4న కార్మిక గర్జన నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమానికి కార్మికులు అధిక సంఖ్యలో ఛలో హైద్రాబాద్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ ఖమ్మం నగర కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి దున్న గురవయ్య, జానయ్య, వెంకట్‌నారాయణ, నాగరాజు, మైబుబ్, లాలమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా

**కొత్తగూడెం, జూలై 25 - ప్రభాతవార్త:**
పెండింగ్‌లో ఉఉన్న ధరఖాస్తులు బుధవారం వరకు ఎన్నికల కమిషనర్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ హైదరాబాద్ నుంచి ఫారం 6,7,8 నమోదు ప్రక్రియపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఐడీవోసీ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నూతన ఓటర్లు ఫారం 6 ద్వారా 16,099 ధరఖాస్తులు రాగా 14,749 విచారణ పూర్తి చేయగా 350 పెండింగ్ ఉన్నాయని చెప్పారు. అదే విధంగా మరణించిన ఓటరు తొలగింపునకు 4292 ఫారం 7 జారీ చేయగా మంగళవారం వరకు 3826 విచారణ ప్రక్రియ పూర్తి కాగా 448 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అలాగే ఓటరు చిరునామా మార్పులు, చేర్పులకు ఫారం 8కు ద్వారా 21,812 ధరఖాస్తులు రాగా 21,357 ధరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి కాగా 455 పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. అన్ని కలిపి ఫారం 6,7,8లకు 41205 ధరఖాస్తులకు గాను 39,952 విచారణ ప్రక్రియ పూర్తి చేశామని, మిగిలిన 1253 ధరఖాస్తులు బుధవారం వరకు ఎన్నికల కమిషన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు స్వర్ణలత, రత్నకల్యాణి, ఎస్‌డీసీ శివాజీ పాల్గొన్నారు.




## ఈ నెల 31లోగా ఐటీఐలో ప్రవేశాలకు ధరఖాస్తులు

**-మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బి.ప్రభాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 25 :*



ఈ నెల 31లోగా ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో రెండో విడత ప్రవేశాల కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కన్వీనర్, మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలోని ఎలక్ట్రీషన్‌లో 30, ఫిట్టర్‌లో 14, డ్రాఫ్ట్‌మెన్ సివిల్ 20, డిజీల్ మెకానిక్ 45, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్(కోప) 44 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 31లోగా సమీపంలోని ప్రభుత్వ ఐటీఐలో ధరఖాస్తులు ఆన్‌లైన్ చేసుకునేందుకు ప్రత్యేక సౌకర్యం కల్పించినట్లు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటీవల సప్లమెంటరీలో పదో తరగతి పాసైనవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని పూర్తి వివరాల కోసం 9440206990 కు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన తెలిపారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



సీఎం కేసీఆర్ అన్నమాట నిలబెట్టుకున్నారని కరకగూడెం వీఆర్ఏలు సంఘం నాయకుడు రాజమల్ల ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీఆర్ఏలను తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించినందుకు ప్రతి వీఆర్ఏ కుటుంబం కేసీఆర్‌కు రుణపడి ఉంటుందని ఇంత పెద్ద నిర్ణయం తీసుకోవడం వీఆర్ఏలకు మరిచిపోని విషయమని వారు పేర్కొన్నారు.

## ఇంటెలిజెన్స్‌ఎస్పీని మర్యాదపూర్వకంగా కలసిన దోసపాటి

*అశ్వాపురం,జులై25,ప్రభాతవార్త.*



గతంలో మణుగూరు సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఇంటెలిజెన్స్ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న బి రాజేష్‌ను బేగంపేటలోని ఆయన కార్యాలయంలో మంగళవారం దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 25 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని రాజీవ్‌గాంధీ నగర్‌లోని ఎంజీపీటీబీసీ నందు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య, వ్యక్తిగత పరిశుభ్రతపై డాక్టర్ శివకుమార్ అవగాహన కల్పించారు. తడి దుస్తులు వేసుకోవద్దని, కాళ్లు, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనీష, సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, జానకి, రాంప్రసాద్, సుమా, విజయ, అరుణ, నాగజ్యోతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ బాధితులను కఠినంగా శిక్షించాలి

**-సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 25 :*



మణిపూర్ బాధితులను కఠినంగా శిక్షించాలని మణిపూర్‌లో రోజు రోజుకు మహిళలపై జరుగుతున్న దాడులు వెంటనే అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మణుగూరు మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, మహిళా సమైఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి, ఆర్.లక్ష్మినారాయణ, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, బి.వీరస్వామి, ఎస్వీ నాయుడు, శివయ్య, రాములు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, బాజీ, నర్సింహారావు, గడ్డికొప్పుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన యూటీఎఫ్ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 25 :*

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూటీఎఫ్ మణుగూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు మీరా హుస్సేన్, సీతారామయ్యలు కలిసి 2003 డీఎస్సీ వారి పాత పెన్షన్ వర్తింపజేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి ఇంద్రసేనారెడ్డి, రత్న ప్రసాద్, బానోతు వెంకన్న, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.



## పగిడేరుకు సింగరేణి స్కూల్ బస్ నడపాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 25 :*



మండలంలోని పగిడేరు గ్రామానికి సింగరేణి స్కూల్ బస్ నడపాలని అక్కడి నుండి విద్యార్థులను స్కూల్‌కు తీసుకురావాలని కోరుతూ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును గ్రామస్తులు కలిసి కోరారు. దీంతో వెంటనే ఏరియా జీఎంకు ప్రభుత్వ విప్ రేగా ఫోన్ చేసి పగిడేరు గ్రామం వరకు సింగరేణి స్కూల్ బస్సు వెళ్లేలా చూడాలని, స్కూల్ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులు ఈ బస్సు సౌకర్యం వినియోగించుకోవాల్సిందిగా కోరారు. సోంబోయిన గంగరాజు, వేర్పుల సురేష్, బూర్గుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 25 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో ఆళ్లపల్లి మండలం ముదిరాజ్ సంఘంకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అందరికి గులాబి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను, పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి అనేక మంది ఇతర పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన తెలిపారు.

## వర్షాలకు నేలకూలిన భారీ వృక్షం

*అశ్వాపురం,జులై25,ప్రభాతవార్త.*

ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు మొండికుంట నుండి సారపాక వెళ్ళే రహదారిలో నెల్లిపాకబంజర పంచాయతీలోని నెల్లిపాక గ్రామంలో మంగళవారం భారీ వృక్షం నేలకూలింది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గ్రామస్తులు రోడ్లు భవనాలశాఖ అధికారులకు సమాచారం అందజేయగా జేసీబీ, కోతయంత్రాలతో కూలిన వృక్షాన్ని తొలగించారు. 1953వ సంవత్సరంలో గోదావరి వరదలు వచ్చినపుడు నెల్లిపాక గ్రామస్తులు కొంతమంది నేలకూలిన చింతచెట్టుపైనే తల దాచుకున్నట్లు గుర్తు చేసుకున్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**-ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మడివి రమేష్ పిలుపు**

*పినపాక,జులై25,ప్రభాతవార్త.*

ఆగస్టు 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆదివాసీ సంఘం నాయకులు మడివి రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం జానంపేటలో కబ్బాకు రమేష్ అధ్యక్షతన మండల ఆదివాసీ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు దుబ్బ గోవర్ధన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు కల్పించిందని, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఆదివాసీల హక్కులను కాపాడుతూ వారికి న్యాయం జరిగేలా పారదర్శక పాలన అందించినపుడే గిరిజనులకు రాజ్యాంగం అందించిన ఫలాలు నెరవేరుతాయన్నారు. సమావేశంలో ఆదివాసీ సంఘం నాయకులు మడివి రమేష్, రాము, నూప వాసు, మోడియం రాజు, కారం మునెమ్మ, ఒడిశా నర్సయ్య, మడివి జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ మారణకాండకు బీజేపీ ప్రభుత్వాలే బాధ్యత వహించాలి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :
మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లు, మహిళలపై సామూహిక అత్యాచారాలు, హత్యలు, నగ్న ప్రదర్శనలు, వందలాది మంది పౌరుల హత్యలు, గృహ దహనాలు హింసాత్మక సంఘటనలకు మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్, ప్రధాని మోదీ బాధ్యత వహించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, సీపీఐ జిల్లా నాయకులు కె.సారయ్య, సీపీఎం జిల్లా నాయకులు ఎస్‌ఏ నబి, ప్రజాపంథా రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణలు అన్నారు. మంగళవారం ఇల్లెందులోని జగదాంబ సెంటర్లో అఖిలపక్షం ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించి మాట్లాడారు. గత కొంత కాలంగా గిరిజనేతరులైన మెయితీలకు గిరిజనులైన కుకీ, నాగా, జోమి జాతుల మధ్య తీవ్రమైన హింసాయుత సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. ఈ సంఘటనలకు ఆర్ఎస్ఎస్, బీజేపీ స్వార్థ పూరిత రాజకీయాలే కారణమని విమర్శించారు. గిరిజనేతరులైన మెయతీలను ఎస్టీ జాబితాలో చేర్చాలనే నిర్ణయాన్ని బీజేపీ ప్రభుత్వం తీసుకురావడంతోనే ఇంత హింసకు కారణమం అయిందన్నారు. కొండ ప్రాంతంలో నివశించే ఆదివాసీలను ఆ ప్రాంతాల నుంచి వెళ్లగొట్టి అక్కడి సంపదను మొత్తం బడా పెట్టుబడిదారులకు, ఆదాని, అంబానీలకు అప్పజెప్పాటలనే కుట్ర ఇందులో దాగి ఉందని విమర్శించారు. మణిపూర్‌లో తలదించుకునే విధంగా అనేక అకృత్యాలు జరుగుతున్నాయని, ప్రభుత్వాలు బాధ్యత వహించి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తుపాకుల నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు, ఎట్టి నరసింహారావు, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, నాయిని రాజు, బోసు, యాకూబ్‌షావలి, భాస్కర్, పృధ్వి, మన్యం మోహన్‌రావు, రామిశెట్టి నరసింహారావు, ఇర్ప రాజేష్, జటంగి వెంకన్న, జి.సైదయ్య, పల్లి సుధాకర్, పందిర్లపల్లి వీరన్నలు పాల్గొన్నారు.

# ఆగస్టులో పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను ఆగస్టు 12,13,14 తేదీల్లో ఇల్లెందులో నిర్వహస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.రామకృష్ణ, ఎన్.ఆజాద్‌లు తెలిపారు. మంగళవారం ఇల్లెందులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాలతోనే కేసీఆర్ ప్రభుత్వం మెడలు వంచాలన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని, కామన్ స్కూల్ కల అన్న ముఖ్యమంత్రి మాటలు నెరవేరడం లేదని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొర, మౌలిక వసతుల కొరత, పర్యవేక్షణ అధికారుల లేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయని విమర్శించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను విజయవంతం చేసి రాష్ట్ర విప్లవ విద్యార్థి సంఘాన్ని ముందుకు నడపాలని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.సంధ్య, కాంపాటి పృధ్వీ, ఉపాధ్యక్షులు రంగవల్లి, గణేష్, సాయి, వంశీ, తరుణ్‌లు పాల్గొన్నారు.

## కామేపల్లిలో 75.8మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు

**కామేపల్లి, *జూలై 25 ప్రభాతవార్త:*** కామేపల్లి మండలంలో 75.8మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహశీల్దార్ కోట రవికుమార్ మంగళవారం తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వలన భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటికి రావద్దని అన్నారు. విద్యుత్ ప్రమాదాల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు, రైతులను ఆయన కోరారు. కాగా మండలంలో సాగునీటి వనరులు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి.

## 27న ఇల్లెందులో పెన్షన్ అదాలత్ నిర్వహణ : జీఎం

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని ఉద్యోగులకు, మాజీ ఉద్యోగుల పెన్షన్, సీఎంపీఎస్ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 27న ఉదయం 11 గంటలకు వైసీఓఏ క్లబ్‌లో పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమీషనర్ సీఎంపీఎఫ్ కొత్తగూడెం హాజరవుతారని, ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు ఈకార్యక్రమానికి సకాలంలో హాజరై తమ పెన్షన్, సీఎంపీఎప్ సంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన దిండిగాల

ఇల్లెందు, ప్రభాతవార్త :



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలాను మర్యాధపూర్వకంగా కలిశారు. ఇటీవలే నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడంతో కలిసి పూలబొకె ఇచ్చి సత్కరించారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఏడో తేదీలోపే వేతనాలు చెల్లించాలి



ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణి ఇల్లెందు ఏరియాలో వివిధ రకాల కాంట్రాక్టు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, వారికి సకాలంలో వేతనాలు అందేలా కంపెనీ ఉత్తర్వులు జారీ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు దేవరకొండ శంకర్ డిమాండ్ చేశారు. ప్రతీ నెలా వేతనాలు చెల్లింపులో జాప్యం చేస్తున్నారని అన్నారు. ఏరియాలోని జేకే సివిల్, జేకే ఓసీ, 24 సివిల్, కోయగూడెం ఓసీపిల్లో వివిధ పనులు కాంట్రాక్టు కార్మికులు నిర్వహిస్తున్నారని, వారి వేతనాలు ప్రతీ నెల ఏడో తేదీలోగా చెల్లించాలని సింగరేణి ఉత్తర్వులు జారీ చేసిందని దానికి భిన్నంగా కాంట్రాక్టర్లు చెల్లించక పోవడంతో పాటు ఉత్తర్వులను ఉల్లంఘించి పదిహేను, ఇరువై తేదీల్లో వేతనాలు కార్మికుల ఖాతాల్లో వేస్తున్నారని తెలిపారు. కోయగూడెం ఓసీపీలో విధులు నిర్వహిస్తున్న హౌస్ కీపింగ్ కార్మికుల వేతనాలు ఆ కాంట్రాక్టర్ నేటి వరకు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెలనెల సకాలంలో వేతనాలు అందక కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇకనైనా కంపెనీ ఉత్తర్వులను పాటిస్తూ కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఏడో తేదీ లోపు వారి ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు కూడా తక్షణమే చొరవ చూపి చర్యలు తీసుకోవాలన్నారు.

# 26 నుంచి సింగరేణి సోలార్ కార్మికుల నిరవధిక సమ్మె

ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని సోలార్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం మంగళవారం చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో జరిగింది. ఈ సమావేశంలో సీఐటీయూ ఇల్లెందు నియోజకవర్గ కన్వీనర్ ఎస్‌ఏ నబి, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకూబ్ షావలిలు మాట్లాడుతూ సింగరేణి సోలార్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికులకు నామమాత్రపు వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. నామ మాత్రపు వేతనాలకు వ్యతిరేకంగా గత రెండేళ్ల నుంచి సింగరేణి యాజమాన్యం, టెండర్ పొందిన బీహెచ్‌ఈఎల్ సోలారిస్ యాజమాన్యాలకు ఎన్ని మార్లు చెప్పినా కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని తెలిపారు. ఈనెల 26న సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోలార్ కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చామని తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం కార్మికులకు కనీస వేతనాలు కేటగిరీల వారీగా చెల్లించి, చట్టబద్ధ హక్కులు అమలుకు వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. లేని యెడల నిరవధిక సమ్మె కార్మికుల సమస్య పరిష్కారం అయ్యే వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సంజీవ్‌రాజు, బాలు, ప్రేమ్‌సింగ్, రామకృష్ణ, ఉపేందర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.




## నేడు ఇల్లెందులో 16వ త్రైపాక్షిక భద్రత సమావేశం



ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణి ఇల్లెందు ఏరియా పరిధిలో వైసీఓఏ క్లబ్‌లో బుదవారం నిర్వహించే 16వ త్రైపాక్షిక భద్రత సమీక్షా సమావేశం స్థలాన్ని మంగళవారం ఏరియా జీఎం జాన్ ఆనందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించి సమావేశానికి డీడీఎంఎస్‌లు, సింగరేణి డైరెక్టర్లు, కార్పోరేట్ కార్యాలయ జీఎంలు, ఏరియాలోని గనులు, విభాగాల అధిపతులు, మైన్ మేనేజర్లు, ఇంజనీర్లు, సంక్షేమ అధికారులు హాజరవుతారని తెలిపారు. ఏర్పాట్లపై తగు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం వర్క్‌షాప్ విజయశేఖర్‌బాబు, అధికారులు మహేష్, అంజిరెడ్డి, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అధికారికి ఆత్మీయ వీడ్కోలు



ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణి ఇల్లెందు ఏరియాలో పనిచేసి బదిలీపై రామగుండం-2 ఏరియాకు బదిలీపై వెళ్తున్న డీజీఎం ఫైనాన్స్ బి.వెంకటరామచంద్రను ఏరియా ఉన్నతాధికారులు మంగళవారం శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇల్లెందు ఏరియాలో చాలా కాలం పనిచేశారని ఆయన చేసిన సేవలు మరువలేనివని, పనిలో నీతిగా వ్యవహరించి అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, ఏజీఎం ఐడీ ఎం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ ప్రభాకర్‌రావు, ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం కె.విజయ్‌భాస్కర్, ఎస్ఈ పర్చేజ్ దిలీప్‌కుమార్, అధికారులు మహేష్, యూసఫ్, అంజిరెడ్డి, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహణ



ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణి సేవాసమితి, ఇల్లెందు ఏరియా వారి ద్వారా మాతా రీసర్చ్ ఇన్సిట్యూట్ ఆఫ్ ఆయుర్వేధిక్ వారి సౌజన్యంతో జేకే కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో మంగళవారం డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆయుర్వేద స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహర్షి మాట్లాడుతూ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, పక్షవాతం, చర్మ వ్యాదులు, ఎయిడ్స్, అన్ని రకాల క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాదులను పరీక్షించి, నామమాత్రపు రుసుముతో మందులు ఇస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. వివిధ సమస్యలతో వచ్చిన ఉద్యోగులు, కుటుంబ సభ్యులను పరీక్షించి మందులు అందించారు.

# మణిపూర్ ఘటన బాద్యులను బహిరంగంగా ఉరి తీయాలి

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్**

జ్రామడుగు ప్రభాతవార్త:

మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలను వివస్త్రలుగా మార్చి ఆటవిక చర్యకు పూనుకున్న మానవ మృగాలను బహిరంగంగా ఉరి తీయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్‌కుమార్ డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం ముందు మణిపూర్ సంఘటన బాదితులకు సంఘీభవంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా కొయ్యడ సృజన్‌కుమార్ మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా ప్రజల అభివృద్ధి జరుగుతుందని చెప్పిన బిజేపి నరేంద్ర మోడి సర్కారు మణిపూర్‌లో మహిళను బహిరంగంగా బట్టలు ఊడదీసి అత్యాచారం చేసి రోడ్లపై తిప్పిన వారిని ఇంతవరకు పట్టుకోకపోవడం చాలా బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ రామరాజ్యంలో సీతలకు కష్టం వచ్చిందని వారి రాజకీయ ప్రయోజనాల కోసం కులాల మద్య, మతాల మద్య చిచ్చు పెట్టి మహిళలను వివస్త్రలు చేసి ఉరేగిస్తుంటే బిజేపి ప్రభుత్వం సంతోషిస్తుందని ఆరోపించారు. మణిపూర్ సంఘటన ప్రపంచ దేశాల ముందు అనాగరికతను చూపెట్టి దేశం పరువు తీసేలా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు



చేసి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. బాదిత మహిళ కుటుంబాలను ఆదుకోవాలని ఇతర మహిళలకు రక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గొడిశెల తిరుపతి గౌడ్, నాయకులు ఎగుర్ల మల్లేశం, కీర్తి కుమార్, కనుకయ్య, ఐలయ్య, రాజేష్, శంకర్, తదితరులు పాల్గోన్నారు.

## పైలెట్ శిక్షణ కోసం వేల్పుల నవ్యకు చేయూత

గంగాధర ప్రభాతవార్త:



మండల పరిధిలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన వేల్పుల నవ్య పైలెట్ శిక్షణ కోసం చేయూత ఇస్తూ ఆదుకుంటున్నారు. గ్రామానికి చెందిన ఎడ్ల బాగ్యలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ సోషల్ మీడియా వాట్సాప్‌గ్రూపులలో పేపర్ స్టేట్‌మెంట్‌లలో వచ్చిన వార్తను చూసి ప్రస్తుత ఎడ్ల బాగ్యలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్ గర్శకుర్తి ప్రొప్రైటర్ ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల వేణుగోపాల్, పంప్ మేనేజర్ రవి, పదివేల రూపాయల చెక్కును నవ్య కుటుంబ సభ్యులకు అందించారు. ఆర్థిక సహాయం అందిస్తున్న దాతలకు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గ జనార్దన్, చిప్ప వెంకటస్వామి, గజ్జల శ్రీనివాస్, పోత్తూరి సురేష్, దాసరి రాజు, నవ్య కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

## మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి

మానకొండూర్, ప్రభాతవార్త :



మణిపూర్‌లో మహిళలపై అత్యాచారం చేసి హత్యచేసిన దోషులను కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జ్ కాల్వ మధుబాబు, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ముక్కెర సతీష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని హోటల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మధుబాబు,, సతీష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పాలనలో మహిళలపై అత్యాచారాలు, అరచకాలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. నరేంద్రమోడీ ప్రభుత్వం గిరిజనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కాల్వ కిషన్, మీడియా కన్వీనర్ తాడిచెర్ల రమేష్, కేశపేట మండలం ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, కార్యదర్శి నడిబొట్టు శంకర్, సంయుక్త కార్యదర్శి పాంద్రాల కనక రాజేశం, మీడియా సెల్ కన్వీనర్ మార్క రాజు, కోశాధికారి వేల్పుల సంపత్, కార్యవర్గ సభ్యులు ముక్కెర సాయికుమార్, బొడ్డు అయిలయ్య, చర్ల శ్రీనివాస్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలల పని వేళలలో మార్పు సరికాదు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల మార్పు చేస్తూ విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వలు సరికాదని టీఎస్‌యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ స్వామి, వి అశోక్‌లు అన్నారు. ఉదయం 9గంటలకు బదులుగా 9.30గంటలకు ప్రారంభించడం అశాస్త్రీయమన్నారు. పని వేళలు మార్చాలంటే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థులు, తల్లిదండ్రులు తదితర భాగస్వాముల (స్టేక్ హోల్డర్స్) అభిప్రాయాలను సేకరించి నిర్ణయించాల్సి ఉంటుందన్నారు. విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన సందర్భంలో ఈ విధంగా చర్చించి నిర్ణయించిన ప్రస్తుత పనివేళలను ఏమాత్రం చర్చ లేకుండానే మార్పు చేయడం విచారకరమన్నారు.

## బిఎల్‌ఓ లకు శిక్షణ తరగతులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల సవ రణ జాబి తాలో భాగం గా మంగళవారం రో జున ఎలిగేడు, జూలపల్లి మండలాలకు సంబంధిం చిన బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాల యయును ఎలిగేడు నందు నిర్వహించబడినది ఇట్టి కార్యక్రమంలో ఎలిగేడు మండల తహసీల్దార్ మాట్లాడుతూ ఎన్నికలలో బిఎల్ఓ పాత్ర చాలా కీలకమైనదని ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పనిచేయటకు ప్రభుత్వం ఈ శిక్షణ ఏర్పాటు చేసిందని ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలించడానికి వచ్చిన డిస్టిక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్ సిహెచ్ ఆగయ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ మొత్తంలో బిఎల్ఓ లె కీలమని వారు చేసిన ఫీల్డ్ సర్వే పైనే ఎన్నికల మొత్తం ఆధారపడి ఉన్నాయని కాబట్టి పూర్తిస్థాయిలో ఓటర్ల సవరణ కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు. బ్లాక్ లెవెల్ ఆఫీసర్లకు అసెంబ్లీ నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్నా ఎన్,సుదర్శనం శ్రీరామరెడ్డి,శ్రీనివాస్,రాజేందర్ శిక్షణను దిగ్విజయంగా ముగించారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మండల డిఫ్యూటీ తహసీల్దార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌డబ్ల్యూజె జాతీయ ప్రధాన కార్యదర్శిగా భరత్ కుమార్ శర్మ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శిగా తెలంగాణకు చెందిన స్టూడియో 18 సిఈవో భరత్ కుమార్ శర్మ ఎన్నికయ్యారు.132వ నేషనల్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి మరో పదవి లభించింది.తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్‌రావు ఐఎఫ్‌డబ్ల్యూజె జాతీయ ఉపాధ్యాక్షులు పెద్దపురం నరసింహ ప్రతిపాదనల మేరకు జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునయ్య సెక్రెటరీ జనరల్ పాండే అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణకు చెందిన భరత్ కుమార్ శర్మకు ఐఎఫ్డబ్ల్యూజె అడిషనల్ జనరల్ సెక్రెటరీగా అవకాశం కల్పించారు.తక్షణమే ఈ పదవి అమలులోకి వస్తుందని జాతీయ అధ్యక్షులు మల్లికార్జునయ్య సెక్రెటరీ జనరల్ పాండేజి తెలిపారు.ఈ సందర్భంగా భరత్‌కుమార్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ టిఐజెయూ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొనసాగుతున్న భరత్‌కుమార్ శర్మను జాతీయ నాయకత్వం గుర్తించి నియామకం చేసిన ఐఎఫ్డబ్ల్యూజె జాతీయ అధ్యక్షులు,కార్యవర్గానికి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర ఉపాధ్యాక్షులు రాజమౌళిగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణకు పెద్ద పదవిలో నియామకం చేసినందుకు జాతీయ అధ్యక్షులు మల్లికార్జునయ్య కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్‌రావు,తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి,జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి,జగిత్యాల ప్రెస్‌క్లబ్ సాంస్కృతిక కార్యదర్శి,కళాశ్రీ అదినేత గుండేటి రాజులు,భరత్‌కుమార్ శర్మను అభినందించారు.

# చొప్పదండి వార్త

## మృతుని కుటుంబానికి బైరం పద్మయ్య చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన కూలీ రైతు మృతి చెందగా ఆ కుటుంబానికి విశ్రాంత డిప్యూటి కలెక్టర్ బిఆర్‌ఎస్ నాయకులు బైరం పద్మయ్య ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు మ్యాకల అంజయ్య మృతి చెందగా వారి కుటుంబం నిరుపేదం కావడంతో ఐదువేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్‌ఎస్ నాయకులు సీపెల్లి గంగయ్య, చాతర్ల కిషన్, చాతర్ల రవి, మొదుంపల్లి అంజయ్య, మొదుంపల్లి రాజమల్లయ్య, తదితరులు పాల్గోన్నారు.

## కురుమ యువజన సంఘం అద్యక్షులుగా జిట్ట కుమార్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి కురుమ యువజన సంఘం అద్యక్షునిగా జిట్ట కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం ఎన్నికలు నిర్వహిం చగా జాతరగొండ సతీష్‌పై 58 ఓట్ల మెజార్టీతో విజయం సాధిం చారు. ఉపాధ్యాక్షునిగా నిట్టు మునేష్, ప్రధాన కార్యదర్శిగా కచ్చు సతీష్, సంయుక్త కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, కోశాధికారిగా పెద్ది సంపత్, కార్యదర్శిగా జాతరగొండ రాజశేఖర్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాజన్నల రాజు, రాజన్నల తిరుపతి, పెద్ది బక్కయ్య, బైరి కనుకయ్య, నిట్లు శ్రీను, బండారి అనిల్, రాజన్నల శేఖర్, అమరగొండ శ్రీనివాస్, జాతరగొండ శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గోన్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ రాష్ట నాయకులు తాళ్ళపల్లి మనోజ్‌గౌడ్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందని ఆర్నకొండ మల్లేష్-పద్మ కొడుకు ఆర్నకొండ తిరుపతి (25)తీవ్రమైన జ్వరం తో బాధపడుతూ డబ్బులు లేక హాస్ప త్రికి పోలేక చని పోయారు. విషయం తెలుసుకున్న తాళ్ళపల్లి మనోజ్‌గౌడ్ తక్షణమే స్పందించి రూ.5000 దహన సంస్కారాల ఖర్చులకి స్థానిక నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడుగు రాజుకుమార్,ఎంపిటిసి సుముఖం నిర్మల మల్లారెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు కూకట్ల నవీన్‌యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈర్ల శ్రీనివాస్,గౌడ సంఘం అధ్యక్షులు విరగోని సదయ్య,మల్యాల రవిగౌడ్,అసంపల్లి మహేందర్,కొక్కటి స్వామి,కన్నూరి విజయ్,కిషోర్,బాలయ్య, సుధాకర్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే మైనార్టీల అభివృద్ధి



**-కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 25*

మైనార్టీల సంక్షేమం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యపడుతుందని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక గౌస్‌పాషా, ఎండి హనీఫ్‌లు అన్నారు. కారేపల్లి బిఆర ఎస్ కార్యాలయంలో మంగళవారం మైనార్టీల సంక్షేమం కోసం మైనార్టీలకు లక్షరూపాయల ఆర్థిక సహాయం ప్రభుత్వం ప్రకటించిన క్రమంలో మంగళవారం బిఆర్ఎస్ కార్యాలయంలో వైరా ఎంఎల్ఏ లావుడ్యా రాములునాయక్ ఆదేశానుసారం కెసిఆర్ చిత్రపటానికి బిఆర్ఎస్ నేతలు, మైనార్టీ నాయకులు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, ఉపాధి పలు రంగాలలో ఇప్పటికే మైనార్టీ సంక్షేమం ప్రభుత్వం ఇతోదికంగా సహకరిస్తుందన్నారు. మైనార్టీల్లోని పేదరికాన్ని వెనకబాటను తొలగించే క్రమంలో పిల్లల కోసం ప్రత్యేక పాఠశాలలు, షాదీముబారక్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ముత్యాల సత్యనారాయణ, తొడితలగూడెం సర్పంచ్ బానోతు కుమార్, భూక్యా రాంకిషోర్‌నాయక్, మైనార్టీ నాయకులు షేక్ మునురుద్దీన్ పటేల , ఎండి సాదిక్ ఆలీ, షేక్ షంషుద్దీన్, యాకూబ్‌పాషా, షేక్ మీరా, సయ్యద్ అజమత , యువజన నాయకులు బానోతు కోటి, హారు, సాయిన్ని తిరుపతయ్య, ఎం నాగేశ్వరరావు వాంకుడోతు కరణ్‌సింగ్, తొగర రమేష్, భూక్యా రాంకి, తొగర శ్రీను బానోతు వీరన్న (చక్రం), ఆదెర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆర్థిక చేయూత

*వైరా,జులై25,ప్రభాతవార్త:*

మానసిక వికలాంగుల కేంద్రాలు నడిపే సంస్థల్లో వికలాంగుల పిల్లలకు పౌష్టికరమైన ఇబ్బందులు ఉన్నాయని సంస్థ నడపడానికి అవసరమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న డాక్టర్ పి.భాస్కర్‌రావు సహకారంతో ఎన్ఆర్ఐ దమ్మాలపాటి గోపికృష్ణ, శైలజ దంపతులు వికలాంగుల సంక్షేమం కోసం కేంద్రానికి రూ.7వేలు సంస్థ నిర్వాహకులు బిజిలి సిస్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతోజు నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, కొల్లా రాంబాబు, డాక్టర్ పి.భాస్కర్‌రావు, మనస్వి, తేజ్ కిరణ్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలి

*కామేపల్లి, జూలై 25 ప్రభాతవార్త :*

ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కామేపల్లి మండల జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్ డిమాండ్ చేశారు. నిరవధిక దీక్షా శిబిరాన్ని మంగళవారం సందర్శించి,వారికి సంఘీభావం తెలపడంతో పాటు సమ్మెకు మద్దతు తెలిపి రూ.5వేలు ఆర్థిక సహాయంను అందించారు. వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ మాట్లాడుతూ....బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికులపై చూపుతున్న వివక్షతను విడనాడి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో పనిచేసే కార్మికులే లేకపోతే ప్రభుత్వం తెలంగాణలో మేము సాధించామని చెప్పుకునే పల్లెల్లో ప్రగతి అనేదే లేదని తెలుసుకోవాలన్నారు.సర్పంచులు కూడా సమ్మె తీవ్రతను గుర్తించి వారికి పూర్తి మద్దతు ప్రకటించాలని అన్నారు.ప్రతి పంచాయతీలోని సర్పంచులు గ్రామ పంచాయితీ సిబ్బంది బాధలను ప్రభుత్వానికి తెలిసేలా తీర్మానాలు చేసి పంపించాలని అన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికులను మల్టీపర్పస్ వర్కర్లుగా వాడుకొని వారితో అన్ని రకాల పనులను చేయించి కనీస వేతనం కూడా ఇవ్వకుండా అవమానించడం ప్రభుత్వానికి తగదని అన్నారు. వాళ్ళే లేకపోతే పల్లెల్లో పారిశుద్ధ్యం ఎక్కడిది, పచ్చదనం ఎక్కడిది, నీటి సరఫరా ఎక్కడిది, డంపింగ్ యార్డుల నిర్వహణ నుంచి వీధి లైట్ల వెలుగుల దాక వారి కష్టాన్ని వెలకట్టలేము అన్నారు.కరోనా సమయంలో సొంత కుటుబ సభ్యులే ముట్టుకోలేని పరిస్థితుల్లో వారే లేకపోతే గ్రామాల పరిస్థితేంటి అని ప్రశ్నించారు. కార్మికుల వేతనాన్ని రూ.19,500లు పెంచాలని, సిబ్బందికి అపాయం జరిగితే రూ.10లక్షలు ఎక్స్‌గ్రేసియా ప్రకటించి వారి ఉద్యోగానికి భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేసి గ్రామ పంచాయితీ శాశ్వత సిబ్బందిగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, మాలోతు శంకర్‌నాయక్, సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, సర్పంచ్ కిన్నెర నాగయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయబారపు కవిరాజు, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆలోత్ మోహన్, గుగులోత్ గోపాల్, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ ప్రేమ్‌కుమార్, మాలోత్ అశోక్, మాలోత్ రాము,కార్మికుల యూనియన్ నాయకులు నరాటి నాగేశ్వరరావు, మేకల మల్లిఖార్జున్,శీలపాక శేషయ్య, వివిధ గ్రామాల పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం

**కామేపల్లి,** కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవం జరిగిందని డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీష మంగళవారం తెలిపారు.తాళ్ళగూడెంకు చెందిన గర్భిణీ మహిళ బి.ఉషారాణి కాన్పు నిమిత్తం వైద్యశాలకు రాగా ఆమెకు సాధారణ ప్రసవం చేయడం జరిగిందని తెలిపారు.తల్లికి కేసీఆర్ కిట్టును అందజేసి బిడ్డకు అవసరమైన టీకాలను ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ పుష్పలత, ఏఎన్ఎం తాటి తులసి, ఆశా కార్యకర్త రజిత పాల్గొన్నారు.

## అన్నదానం మహా ప్రసాదం



*వైరా,జులై25,ప్రభాతవార్త:*

బోనకల్ మానసిక వికలాంగుల కేంద్రంలో మంగళవారం లయన్ ఇంటర్నేషనల్ సూచనలతో అన్నదానం చేయడమైందని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ పి.భాస్కర్‌రావు తెలిపారు. బోనకల్ మానసిక వికలాంగుల కేంద్రం నందు చిన్నారులకు అన్నదానాన్ని వితరణ చేయడం మరొకరికి స్ఫూర్తి కావాలని ఆయన తెలిపారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు సూచనలతో డాక్టర్ పి.భాస్కర్‌రావు సలహాతో ఎన్ఆర్ఐ దమ్మాలపాటి గోపికృష్ణ, శైలజ దంపతులు, కుమార్తె, కుమారుడు మనస్వి, తేజ్ కిరణ్ ధాతృత్వంతో వికలాంగులకు అన్నదాన వితరణ చేయడమైంది. ఈ కార్యక్రమంలో మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, జాయింట్ కార్యదర్శి కొల్లా రాంబాబు, రమేష్ ధాతలు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీ విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు

*వైరా,జులై25,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర పురపాలక ఐటి శాఖ మంత్రి కెటిఆర్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం జరిగిన వేడుకల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలురుపాడు మండలం కొమ్ముగూడెం నుండి ఏన్కూరు, కొణిజర్ల మండలం పల్లిపాడు మీదుగా వైరా వరకు జరిగిన బిఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసి కెటిఆర్ జన్మదినం సందర్భంగా జరిగిన సంబరాల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికి పేరుపేరున వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ధన్యవాదాలు తెలిపారు.

## 18 అడుగులు చేరిన వైరా రిజర్వాయర్ నీటిమట్టం

*వైరా,జులై25,ప్రభాతవార్త:*



గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పై నుండి నీటి ప్రవాహం వైరా రిజర్వాయర్‌కి చేరడంతో రిజర్వాయర్ నీటిమట్టం 18 అడుగులుకు చేరుకుంది. నీటి ఉధృతి కొనసాగుతున్న నేపద్యంలో రిజర్వాయర్ అలుగులు పలుగుపడే నీరు వెళ్లే పరిస్థితి ఉంది. ఇప్పటికే వైరా రిజర్వాయర్ క్రింద ఆయకట్టు రైతులు పంటలు వేసేందుకు సిద్ధంగా ఉండి ఇటీవల రిజర్వాయర్‌లో నీటిమట్టం తక్కువ ఉన్న నేపద్యంలో వెనుకడుగు వేయడం జరిగింది. కురిసిన వర్షాలకు రిజర్వాయర్‌లోకి నీరు రావడంతో జల ప్రవాహం సంతరించుకోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ముచ్చర్లలో వరదనీరు తొలగింపు

కామేపల్లి, : ం ముచ్చర్లలో భారీ వర్షంతో వరదనీరు నివాసగృహాల మధ్యకు చేరుకొని స్థానికులు ఇబ్బదులు ఎదుర్కొవడంతో స్పందించిన సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ మురుగు కాల్వలో పేరుకుపోయిన చెత్తా,చెదారాలను జేసీబీ సహాయంతో మంగళవారం తొలగించి వరద నీరు నిల్వ ఉండకుండా అప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకున్నారు.దీంతో లోతట్టు ప్రాంతంలో ఉన్న నివాస గృహాల ప్రజలకు ఇబ్బందులు తప్పాయి.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బానోతు రవికుమార్ పాల్గొన్నారు.




## మైనార్టీలకు ఇతోధికంగా సహకరిస్తున్న సిఎం

*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 25*

మైనార్టీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర ఇతోధికంగా సహకరిస్తున్నారని జిల్లా బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు,సింగరేణి పంచాయతీ 10వ వార్డు సభ్యులు ఎస్‌కె గౌసుద్దీన్ అన్నారు. కారేపల్లిలో మంగళవారం ఆయన మాట్లాడుతూ బిసి సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం మాదిరిగానే మైనార్టీల సంక్షేమం కోసం కూడా ఆర్థిక సాయం ప్రకటించడం ముఖ్యమంత్రి కెసిఆర్ నిబద్ధతకు నిదర్శనమన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్‌నాయకత్వంలో 9 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నిరుపేద ముస్లిం కుటుంబాల కోసం ప్రత్యేకంగా మైనార్టీ పాఠశాలలు ఏర్పాటుతో పాటు షాదీముబారక్ ఇతర సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. తెలంగాణలో మైనార్టీల సంక్షేమం కోసం ఇప్పటికే ప్రభుత్వం కోట్లాదిరూపాయలు వ్యయం చేసిందని 3వసారి బిఆర్ఎస్ పార్టీని బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 25*



ఖమ్మం-ఇల్లందు రహదారి మార్గంలో ఊటుకూరు క్రాస్ రోడ్ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సాపావట్ శివ (30) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు, ఇల్లందు నుండి ఖమ్మం వెళ్లే ఆటోట్రాలీ వాహనం డ్రైవర్ గానసాల సాయి అతి వేగంగా వస్తున్న క్రమంలో కారేపల్లి నుండి గాంధీపురం వెళ్తున్న సపావట్ శివ ద్విచక్రవాహనాన్ని డి కొట్టాడు. గార్ల మండలం కిష్టాపురంకు చెందిన శివ తీవ్ర గాయాల పాలై సంఘటన స్తలం వద్దే మృతి చెందాడు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. తన పెద్దకుమారుడు గాంధీనగరం సమీపంలోగల స్కూల్‌లో టీసి తీసుకునేందుకు వస్తున్న క్రమంలో ఈ ఘటన జరిగింది. భార్య సునీత పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్ ఐ రామారావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 25*

వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టిపిసిసి సభ్యులు, జిల్లా ఎస్‌టి సెల్ అధ్యక్షులు మాలోతు రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు కారేపల్లి, ఎర్రబోడు, కమలాపురం, దుబ్బతండా, మాదారం, మంగలితండా , గోవిందు తండా, సూర్యాతండా ,బాగ్యనగర్ తండా, పేరుపల్లి, పోలంపల్లి , గాజులతండాలలో మంగళవారం పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ నేతలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కారేపల్లిలో మండల పార్టీ కార్యాలయంలో ఎస్‌సి సెల్ అధ్యక్షులు మేదర వీరప్రతాప్‌టోనీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాగా వైరా నియోజకవర్గ యూత్ కాం గ్రెస్ ఉపాధ్యక్షులు దారావత వినోద్‌నాయక , మాదారం కాంగ్రెస్ నాయకులు కిలారు అప్పారావు, గ్రామ యూత నాయకులు అజ్మీర సురేష్‌నాయక్, కొత్తతండా గ్రామ అధ్యక్షులు మోదుగుల ప్రసాద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కొత్తతండా పంచాయతీ మాదారం డోలమైట్ టౌన్ షిప్ గేటు ముందు సంఘ నాయకులు సానుభూతిపరులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిచారు. ఈ కార్యక్రమాల్లో బానోతు వీరునాయక్, దారావత్ బాలాజీనాయక్, మాలతి, వీరన్న, రాపల్లి ఏసయ్య,సేవీలాల్‌నాయక్, కిషన్ లాల్ నాయక్, శంకర్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో పొంగి పొర్లుతున్న వాగులు మత్తడి దూకుతున్న చెరువులు

- నీటమునిగిన పంటపొలాలు
భయం గుప్పిట్లో ప్రజలు
- ప్రమాదస్థాయిలో ప్రవహిస్తున్న గోదావరి

మంథని - ప్రభాతవార్త



గత రెండు రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మంగళవారం మంథని మండలంలోని వాగులు, వంకలు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. మండలంలోని పెద్దచెరువులైన రెడ్డి చెరువు, బిట్టుపల్లి చెరువు ప్రమాదకర స్థితికి చేరుకొని మత్తడి పైనుండి నీరు ప్రవహించటంతో మరో పక్క గోదావరి నది, బొక్కలవాగు ప్రవాహం పెరుగటంతో మండలంలోని అనేక ఎకరాల పంటలు నీటమునిగిపోయాయి. గత సంవత్సరం భారీ వర్షాలు వరదల మూలంగా ఇదే నెలలో భారీ నష్టాన్ని చవిచూసిన మంథని మండల ప్రజలు మరోసారి భయాందోళనకు గురవుతున్నారు. ఒక వక్క గోదావరినది ఉగ్రరూపంలో ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తుండటంతో పాటు బొక్కలవాగు సైతం ఉగ్రరూపం దాల్చింది. రెండురోజుల ఎడతెరపి లకుండా కురుస్తున్న వర్షాలతో మంథని మున్సిపల్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలలోకి వరదనీరు వచ్చిచేరింది. అదేవిధంగా గంగాపురి గ్రామంలోని ఇండ్లలోకి కూడ వరదనీరు చేరింది. అదేవిధంగా మండలంలోని సూరయ్యపల్లి గ్రామ శివారులోని జలివంచె వాగు ఉధృతంగా ప్రవహించటంతో రోడ్డుపైన ఉన్న కల్వర్టుపైనుండి వరదనీరు ప్రవహించటంతో మంథని నుండి ఖమ్మంపల్లి, తాడిచర్లకు వెళ్లే వాహనదారుల రాకపోకలు నిలచిపోయాయి. సూరయ్యపల్లి శివారులోని మాతాశిశు ఆరోగ్య కేంద్రం గోడల వరకు వరదనీరు వచ్చిచేరటంతో ఆసుపత్రిలోని పేషెంట్లు భయపడిపోతున్నారు. గత సంవత్సరం వరదల్లో మాతాశిశు ఆరోగ్యకేంద్ర సగానికిపైగా వరదనీటిలో మునిగిపోవటంతో దానిలో ఉన్న పేషెంట్లను, విలువైన సామాగ్రిని హుటాహుటిన వాహనాల్లో తరలించారు. తిరిగి మళ్లీ వరదనీరు ఆసుపత్రి గోడలవరకు రావటంతో పేషెంట్లు, వైద్యసిబ్బంది భయపడిపోతున్నారు. వర్షాలు ఇదేరీతిలో ఉంటే ఆసుపత్రి లోపలకు వరదనీరు వచ్చిచేరుతుందని భయపడి పోతున్నారు. సూరయ్యపల్లి, ఎక్లాస్‌పూర్, గంగాపురి, ఖాన్‌సాయిపేట, ఆరెంద, వెంకటాపూర్, ఉప్పట్ల, విలోచవరం, పోతారం శివారులోని పంటపొలాలు గోదావరి వరదనీటిలో మునిగిపోయాయి. వరినాట్లు వేసిన సమయం కావటంతో వరినాట్లు నీటిలోమునిగి పోయి ఉండటంతో పాడైపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. రెవెన్యూ సిబ్బంది, పోలసు సిబ్బంది ముందస్తుగా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. భారీ వర్షాల మూలంగా ముంపుకు గురయ్యే అవకాశాలు ఉన్న గ్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

## పొంగి పొర్లుతున్న అర్కండ్ల వాగు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలం అర్కండ్ల వాగు నీటి తో పొంగిపొర్లుతుంది. గత వారం రోజుల నుండి మండలంలో కురుస్తున్న వర్షాలకు అర్కండ్ల గ్రామంలోని వాగు నీటి ప్రవాహం పెరిగి గ్రామంతో పాటు వీణవంక మండలం చల్లూరు, మామిడాలపల్లి, ఊటూరు, వేగురుపల్లి మీదుగా పెద్దపల్లి జిల్లాకు రాకపోకలు నిలిచిపోయినట్లు వాహనదారులు, గ్రామస్థులు తెలిపారు.

## సిత్లా భవాని గుడిని ప్రారంభించిన సర్పంచ్

సారంగాపూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లోని మేడారం తండా గ్రామంలో సర్పంచ్ అరుణ్ కుమార్ తన స్వంత ఖర్చులతో నిర్మించిన నూతన సిత్లా భవాని గుడి ప్రారంభం చేసి గ్రామస్తులు పండుగ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డా. దశరథ్‌నాయక్, మార్క్ ఫెడ్ డిఎం దివ్యభారతి, బంజార నాయకులు జవహార్ లాల్ నాయక్, సురేందర్ నాయక్, కాశీరామ్ నాయక్, మోతీలాల్ నాయక్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి నేల మట్టమైన ఇల్లు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలో గత పది రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పాత ఇల్లు కూలి పోయాయి. మండలంలోని ఆరెపల్లి గ్రామ పరిధిలోని మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన విరమల్ల రాజేశ్వరి మహిళకు చెందిన పూరిల్లు నెలమట్టమైంది. నిరుపేదరాలైన రాజేశ్వరికి సహాయం అందించాలని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## పొంగి పొర్లుతున్న అర్కండ్ల వాగు

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలం అర్కండ్ల వాగు నీటి తో పొంగిపొర్లుతుంది. గత వారం రోజుల నుండి మండలంలో కురుస్తున్న వర్షాలకు అర్కండ్ల గ్రామంలోని వాగు నీటి ప్రవాహం పెరిగి గ్రామంతో పాటు వీణవంక మండలం చల్లూరు, మామిడాలపల్లి, ఊటూరు, వేగురుపల్లి మీదుగా పెద్దపల్లి జిల్లాకు రాకపోకలు నిలిచిపోయినట్లు వాహనదారులు, గ్రామస్థులు తెలిపారు.

## సరస్వతి పుత్రికకు భరోసా ఇచ్చిన స్టార్ హెల్త్ సంస్థ

ఎలిగేడు, ప్రభాతవార్త :



స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఇజ్జగిరి శ్రీనివాస్ పద్మలత సేల్స్ టీం ద్వారా సంస్థ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి కీర్తి శరణ్య నీట్‌లో 979 ర్యాంకు సాధించగా పై చదువుల కొరకు చదవలేని పరిస్థితి ఉండగా కరీంనగర్ లోని స్టార్ హెల్త్ ఆఫీసులో 54,525 చెక్కును శరణ్య ఆమె తండ్రి లచ్చయ్యకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ చదువు ఉండి చదువుకోలేని స్థితిలో ఉన్న విద్యార్థికి సహాయం చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఏరియా మేనేజర్ గోపు కుమార్ స్టార్ హెల్త్ సభ్యులు భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు అకేనపెల్లి నాగరాజు, పల్లెర్ల మొండయ్య, శ్రీనివాస్, అడిగొప్పుల భాస్కర్, నటరాజ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి శరణ్యకు ఆర్థిక సాయం అందజేత

ఎలిగేడు, ప్రభాతవార్త :



సరస్వతి పుత్రికకు 1992,1993 ఎస్ఎస్‌సి బ్యాచ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన విద్యార్థి కీర్తి శరణ్య నీట్‌లో 979 ర్యాంకు సాధించగా పై చదువుల కొరకు చదవేలని పరిస్థితి ఉండగా 51116 చెక్కును శరణ్య ఆమె తండ్రి లచ్చయ్యకు అందజేయడం జరిగింది. లచ్చయ్య 1992,1992 ఎస్ఎస్‌సి బ్యాచ్ సహ విద్యార్థి కావడం గమనార్హం ఈ కార్యక్రమంలో పల్లె శ్రీనివాస్, మొండయ్య, లైన్ ఇన్స్పెక్టర్, పల్లెర్ల శ్రీనివాస్, కడవెర్ల నటరాజ్, శివపల్లి రాములు, సిరికొండ సంపత్‌రావు, ఆకుల తిరుపతి, భరోసా స్వచ్ఛంత సంస్థ చైర్మన్ నాగరాజు పాల్గొన్నారు.

# మంథని వార్త

## భారీవర్షాలతో జలమయమైన కాకర్లపల్లి రోడ్డు

మంథని రూరల్ - ప్రభాతవార్త



భారీవర్షాలతో మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో పలువార్డులోకి వరదనీరు వచ్చిచేరింది. సోమవారం రాత్రి నుండి మంగళవారం తెల్లవారు జాము వరకు కురిసిన భారీవ ర్షానికి కాకర్లపల్లి గ్రామంలోని రోడ్లన్ని జలమయమైపోయాయి. అదేవిధంగా లోతట్టు ప్రాంతాల్లోకి వరదనీరు వచ్చిచేరింది. దీనితో గ్రామంలోని ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. గ్రామంలో చిన్నవర్షం పడినా వర్షం నీరు రోడ్లపైనే ఉండటంతో పాటు ఇండ్లలోకి వరదనీరు చేరుతుంది. దీనితో పాముల బెడద తీవ్రంగా ఉండటంతో ప్రజలు విషజీవాలతో భయపడిపోతున్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు తగువిధమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మానవుడు జ్ఞానాన్ని సంపాదించాలి

మంథని - ప్రభాతవార్త

మానవుడు జ్ఞానాన్ని సంపాదించటంవ మాత్రమే దృష్టి సారించాలని బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వరశర్మ అన్నారు. మంథని పట్టణంలోని తమ్మచెరువుకట్ట శ్రీహనుమాన్ దేవాలయంలో ఏడురోజుల పాటు నిర్వహించిన బాగవత సప్తాహం మంగళవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేద గడ్డగ పేరుగాంచిన మంథని పట్టణంలో ప్రతినిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతుంటాయని ఆయన అన్నారు. పవి త్ర గోదావరితీరంలో ఉన్న దేవాలయాలను సందర్శించటానికి అనేక మంది భక్తులు తరలివస్తుంటారన్నారు. మానవ జన్మను జ్ఞాన సమపాదనకు ఉపయోగించాలన్నారు.

## వరద ప్రాంతాలను పరిశీలించిన జడ్పీ సీఈవో

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రాంతంలో గత రెండు రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న బారీవర్షాలతో మండలంలోని పలు ప్రాంతాలు జలదిగ్భం ధనంలో ఉండే ప్రమాదం ఉందని వారిని అప్రమత్తం చేయటానికి జడ్పీ సీఈవో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మంగళవారం మంథని మండలంలోని పలు గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని గాజులపల్లి శివారు ప్రాంతంలోని వాగు ప్రమాదకర పరిస్థితిలో ప్రవహిస్తుండటంతో అక్కడికి వెళ్లి ప్రజలను అప్రమత్తం చేశారు. అదేవిధంగా సూరయ్యపల్లి గ్రామశివారులోని వాగులు పొంగి ప్రవహిస్తుండటంతో పాటు పంటపొలాలకు నీరు చేరిపోయి పంటలు మునిగిపోవటాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎండివో రమేష్, సూరయ్యపల్లి సర్పంచ్ భీముని పుష్పవెంకటస్వామి, ఎపివో సదానందం, ఈసీ రాజేశం, కార్యదర్శి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జితేందర్ రెడ్డి జన్మదినవేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, కొత్తపల్లి సర్పంచ్ ఇనుకొండ జితేందర్ జన్మదిన వేడుకలను కొత్తపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి అబిమానులు, బిఆర్ఎస్ కార్యకర్తలు కేకు కోసి పంపిణీ చేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ నిండు నూరేళ్ళు చల్లగా ఉండేలా భగవంతున్ని వేడుకున్నారు. కార్యక్రమంలో మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు సొల్లు కొమురయ్య, మల్లాపూర్ ఉప సర్పంచ్‌లు పరశురాంగౌడ, బేతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు తాట్ల తిరుపతి, సోమల రాజేశ్ గౌడ్, వంతడుపుల సంపత్, పెట్టెం రమేష్, గుర్రం జగదీష్, గుంటి వెంకటేష్, బూడిదకిశోర్, తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలి

సూర్యాపేట, జూలై 25 ప్రభాతవార్త

జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదే విధంగా ఆస్తి నష్టం జరగకుండా ప్రత్యేక అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు మండల శాఖ అధికారులు, ప్రజలను అప్రమత్తం చేస్తూ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని 27వ వార్డు ఆర్‌కె గార్డెన్ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిరంతరం ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఎగువన కురుస్తున్న వర్షాల వలన మూసీ ఉదృతంగా ప్రవహిస్తుందని అలాగే వాగులు, వంకలు వర్షపు నీటితో నిండు కుండలా ఉన్నందున ప్రజలు, పశువుల కాపరులు వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. ఇప్పటికే కలెక్టరేట్ నందు 6281492368 ఏర్పాటు చేసి అధికారులు, సిబ్బంది సమస్యలపై నివృతి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా చేపట్టిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని పరిశీలించి కార్యాలయ ఆవరణలో ఎక్కువగా గ్రీనరీ పెంచాలని, పరిసర ప్రాంతాలతో పాటు రోడ్ల పనులను పరిశీలించి



అధికారులు, గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. మరో మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అనుబంధ శాఖ అధికారులు నిబద్దతతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

అనంతగిరి, జూలై 25 ప్రభాతవార్త




మండల పరిషత్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం మండల వ్యాప్తం గా జరుగుతున్న అభివృద్ది పనులను ఎంపిడివో విజయను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. పాలేరు వాగుకు ఆనుకుని ఉన్న గ్రామలతో పాటు కాలువలు పొంగి పొర్లే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని సంబందిత తహాసీల్దార్ సంతోష్ కిరణ్‌ను ఆదేశించారు. మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన న ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని తనిఖీ చేశారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలతో తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు కలెక్టర్‌కు తెలిపారు. త్వరితగతిన పాఠశాల నిర్మాణం జరిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ఊరు – మన బడి ప్రణాళిక గురించి ఏఈ హర్షను అడిగి తెలుసుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా చేపడుతున్న పలు అభివృద్ది కార్యక్రమాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భం గ్రామపంచాయితీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని, సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కార్మికులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

## అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా

కట్టంగూర్,జూలై 25, ప్రభాతవార్త



పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతులను కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్, నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కుష్బూ గుప్త తెలిపారు. నకిరేకల్ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారిగా ఎన్నికల సంఘం చేత నియమించబడిన అదనపు కలెక్టర్ మంగళవారం మండల కేంద్రమైన కట్టంగూర్‌లోని ప్రాథమిక పాఠశాల, ఎమ్మార్సీ, హైస్కూల్‌తోపాటు మండల పరిధిలోని కలిమర గ్రామంలోని 8 పోలింగ్ కేంద్రా లను పరిశీలించి అందులో ఉన్న వసతులను సమీక్షించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు వసతులతోపాటు వృద్ధులు, వికలాంగుల కోసం ర్యాంపుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్నిమండలాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలన్నింటినీ పరిశీలించి కల్పించాల్సిన వసతులను తెలుసుకొని వాటి కల్పన దిశగా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఆమెవెంట కట్టంగూర్ మండల తహాశీల్దార్ పల్నాటి శ్రీనివాస్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి పోరెండ్ల సునీత, మండల పంచాయతీ అధికారి మహ్మద్ అథర్‌ఫర్వేజ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిరిగిరి కుమార్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, జూలై 25 ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నారాయణపురంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మంత్రి కేటిఆర్ జన్మదినంను పురస్కరించుకుని గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు కెజెఆర్ ఫౌండేషన్ ద్వారా స్పోర్ట్స్ కిట్లను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సర్పంచులు సుర్వి యాదయ్య, దోనూరి జైపాల్‌రెడ్డి, కట్టెల భిక్షపతి, మండల పార్టీ అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య తదితరులున్నారు.

# యాదాద్రీశుని హుండీ ఆదాయం రూ.1,64,34,524లు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో భక్తులచే సమకూరిన హుండీ ఆదాయాన్ని మంగళవారం గుట్ట కింద గల సత్య నారాయణ స్వామి వ్రత మండపంలో దేవస్థాన కార్యదనిర్వహణాధికారి ఆధ్వ ర్యంలో లెక్కించారు. హుండీ ఆదాయం 21 రోజులకు గాను రూ.1,64,34,524 సమకూరినట్లు వివరించారు. ఈ సందర్భంగా దేవ స్థాన కార్య నిర్వహణాధికారి మాట్లాడుతూ .. ఈ ఆదాయంలో అమెరికా డాలర్లు 2,368, యూఏఈ థీరామ్స్ 35, రియల్స్ 11, ఆస్ట్రేలియా డాలర్స్ 25, కెనడా డాలర్స్ 20, కతార్ 13, యూరోప్ 30, కువైట్ 11, మలేషియా 1, విటినుం 70,000, ఇంగ్లాండ్ 20, సింగపూర్ 2, భూటాన్ 3, నేపాల్ 100, ఫ్రాన్స్ 20, ఈస్ట్ ఆఫ్రికా 100లు ఉన్నవని వివరించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ గ్రామాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

మునగాల, జూలై 25 ప్రభాతవార్త



స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ – 2023 పథకానికి ఎంపికైన మండల పరిధిలోని గణపవరం గ్రామాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈజీఎస్ పథకం చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం, పారిశుద్య పనులు, ఇంకుడు గుంతల నిర్మాణం, డంపింగ్ యార్డు, నర్సరీ, పల్లె ప్రకృతి వనం తదితర విషయాలను పరిశీలించి అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండపల్లి విజయమ్మ నర్సింహారావు, ఉపసర్పంచ్, ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఎంపీవో భూపాల్‌రెడ్డి, పిఆర్‌ఏఈ, ఎపీవో, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

నడిగూడెం, జూలై 25 ప్రభాతవార్త



గ్రామపంచాయితీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె 20వ రోజుకు చేరింది. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మంగళవారం నడిగూడెం రావడంతో కార్మికులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కార్మికులు కలెక్టర్‌కు విన్నవించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, గ్రామపంచాయితీ కార్మికులు చిమట నాగరాజు, వెంకన్న, భిక్షం, అనిల్, గురవయ్య, నాగభూషణం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ క్లాత్ అండ్ రెడిమేడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

చౌటుప్పల్, జూలై 25 ప్రభాతవార్త

చౌటుప్పల్ క్లాత్ అండ్ రెడిమేడ్ అసోసియేషన్ ఎన్నికలను మంగళవారం ఆంథోల్ మైసమ్మ ఆలయ సన్నిదిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జిల్లా చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా సుంకి గణేష్, కోశాధికారిగా దేవులపల్లి గణేశం, గౌరవ అధ్యక్షులుగా జిల్లా భిక్షం, ఉపాధ్యక్షులుగా గోశిక పాండు, సహాయ కార్దయర్శిగా బాష్పాల జగదీష్, సభ్యులుగా పులిపాటి చిరంజీవి, మసనం యాదగిరి, పున్న రామకృష్ణ, గంజి రవిలు ఎన్నికయ్యారు. సమావేశంలో మాజీ అశ్యక్షులు కర్నాటి శంకరయ్య, గోశిక స్వామి, పున్న సత్యనారాయణ, తడక నర్సింహా, పిల్లలమర్రి అశోక్, బడుగు సత్యనారాయణ, కర్నాటి శ్యామ్‌ప్రసాద్, చిలువేరు విజయ్‌శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి**

**దోమల నివారణకు చర్యలు తీసుకోండి**

**జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిదులు**



*ఖమ్మం, జూలై 25,ప్రభాతవార్త :*
విద్యా, వైద్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి రూ. కోట్లు వెచ్చించి అన్ని విదాలా అభివృద్ధి చేస్తుందని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు మంగళవారం పేర్కొన్నారు. జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక సాధారణ సర్వసభ్య సమావేశాన్ని చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రం వైద్య, విద్య పరంగా ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. సబ్ సెంటర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పించి పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. పరిశుభ్రత, డ్రైడే గురించి ప్రజల్లో ప్రజాప్రతినిధులు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి కరునించిందని వర్షాలు పడుతుండడంతో చెరువులు, కుంటలు నిండుకుండల్లా మారాయని అన్నారు. త్రాగునీటి సమస్య ఎదురయ్యేది లేదని ఆయన తెలిపారు. మన ఊరు6 మన బడి కార్యక్రమంతో కార్పొరేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలు మారాయన్నారు. అన్ని మౌళిక వసతులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులతో పిల్లలకు ఉచిత నాణ్యమైన విద్య లభిస్తున్నదని ఆయన తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిదులు సమన్వయంతో సనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించానలి చైర్మన్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ మాట్లాడుతూ.... ప్రతి శుక్రవారం చేపట్టే డ్రైడే కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. డ్రైడే అంటే కేవలం పరిశుభ్రంగా ఉండడం, మొక్కలు నాటడమే కాదని, ఇల్లు , పరిసరాల్లో పరిశుభ్రత, నీటి నిల్వలు లేకుండా చూడడం, దోమలు అభివృద్ధి చెందకుండా చూడాలన్నారు. డెంగ్యూపై అధికారులు అందరు అవగాహన కలిగి ఉండాలని, ప్రజల్లో దోమల నియంత్రణపై అవగాహణ కల్పించడం చేయాలన్నారు. అదికారులు, ప్రజాప్రతినిధులు డ్రైడే పాల్గొని, ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. ఫాగింగ్ యంత్రాల ఆవశ్యకతపై ప్రతిపాధనలు సమర్పిస్తే, సమకూర్చుటకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని అన్ని సబ్ సెంటర్‌లకు ప్రభుత్వ భవనాలు మంజూరు అయినట్లు, 30సబ్ సెంటర్‌ల నిర్మాణాలు పూర్తికాగా, 56భవనాల నిర్మాణం ప్రగతిలో ఉందని తెలిపారు. జిల్లాలో మన ఊరు - మన బడి క్రింద 426పాఠశాలలు మొదటి విడతగా ఎంపిక చేసి 177పాఠశాలల పనులు పూర్తి అయినట్లు తెలిపారు. 101 పాఠశాలల్లో పెయింటింగ్ పనులు కావాల్సి ఉందని, 76పాఠశాలల్లో పెయింటింగన పనులతో సహా పూర్తి కాగా, 57పాఠశాలలు పున: ప్రారంభం చేసినట్లు, 209పాఠశాలల్లో సివిల్ పనులు పూర్తికాగా ఇప్పటివరకు రూ. 32కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మదుసూదన్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 9సంవత్సరాలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో అదికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గణణీయమైన ప్రగతి సాధించామని, రాబోయే రోజుల్లో సైతం అదే ఒరవడితో ముందుకు వెళ్ళాలన్నారు. జిల్లాలో కార్పొరేటు స్థాయిలో సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయం నిర్మించుకోవడం, మంచి పరిపాలన సౌలభ్యం అధించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆస్పత్రుల స్థాయి పెంచి అన్ని వసతుల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. వైద్య విధాన ఆస్పత్రులకు నూతన భవనాలు మంజూరు చేసి నిర్మాణాల చేపట్టినట్లు ఆయన అన్నారు. లక్షణాలు లేకుండా డెంగ్యూ వస్తున్నట్లు, ఈ దిశగా వైద్య ఆర్యోగ సిబ్బందికి కల్పించాలన్నారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి సర్పంచ్, పంచాయితీ కార్యదర్శులను అర్పమత్తం చేయాలన్నారు. పాగింగ్ ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన కిట్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ చర్యలతో సీజనల్ వ్యాధులు నియంత్రణలో ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పుడిప్పుడే వర్షాలు ప్రారంభం అఆయ్యయని., వైద్య ఆరోగ్య పంచాయితీరాజ్ సిబ్బంది, ప్రజాప్రతినిరధులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఎమ్మెల్యే అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష్ అభినవ్, శిక్షణ సహాయ కలెక్టర్ రాదికగుప్తా, జడీప సీఈవో వీవీ ఆప్పారావు, జిల్లా అదికారులు ఎంపీపీలు, జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శంగా నిలిచిన పాల్వంచ సీఐ

*పాల్వంచ, జూలై 25 - ప్రభాతవార్త:*



సమయాన్ని వృదా చేయొద్దంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు పాల్వంచ సీఐ వినయ్‌కుమార్... సమయం చాలా విలువైందని, దానిని వృదా చేయకవద్దంటూ అయనే బరిలోకి దిగారు. మంగళవారం కిన్నెరసానిలోని నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ఆయన సందర్శించారు. ప్రారంభోతనసవానికి పనులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ట్రాక్టర్ లెవలర్‌ను గమనించారు. లెవలింగ్ పనులు ఎందుకు కొనసాగడం లేదని సిబ్బందిని ఆరా తీశారు. ట్రాక్టర్ డ్రైవర్ భోజనానికి వెళ్లాడని అతను రావడానికి సమయం పడుతుందని చెప్పడంతో తానే స్వయంగా రంగంలోకి దిగారు. లెవలర్‌తో ప్రాంగణంలోని ఎత్తు పల్లాలను సరిచేశారు. పెద్ద బాధ్యతలో ఉన్న అధికారి మాటలతో కాక చేతులతో సమయం విలువను చాటి చెప్పడంతో పోలీస్ సిబ్బంది అవాక్కయ్యారు.



## ఎస్‌బీఐటీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**వేడుకలకు హాజరైన**

**జిల్లా కలెక్టర్, కమిషనర్**

*ఖమ్మం విద్యావిభాగం, జూలై 25, ప్రభాతవార్త :*
ఖమ్మం నగరంలోని ఎస్‌బీఐటీ, ఇంజనీరింగ్ కళాశాలలో 2019-2023సంవత్సరపు విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురబి, కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి దాత్రిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.... బ్రాంచ్ ఏదైనా చేరవల్సిన లక్ష్యాన్ని మరువకూడదని, జీవితమే ఒక పోరాటమని, ప్రతిరోజు ఏదో ఒక సమస్యతో పోరాడుతుంటామని, క్రియాశీలక వ్యక్తిత్వాన్ని అలవర్చుకొని అవరోధాలను అదిగమించాలన్నారు. ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.... విద్యార్థులు డబ్బు వెను పరుగెత్తకుండా నూతన ఆవిష్కరణలపై దృష్టి పెడితే అవే డబ్బును తెచ్చి పెడతాయన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ నగుండాల కృష్ణ మాట్లాడుతూ.... విద్యార్థుల కోరిక మన్నించి ఈ గ్రాడ్యుయేషన్ డేకి అనుమతించారు. విద్యార్థులు నైపుణ్యంతో కూడిన విద్య నేర్చుకున్నపుడే ఆ విద్యకు సార్థకత నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి ధాత్రి, ప్రిన్సిపల్ డా॥ జి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకాడమిక్ డైరెక్టర్స్ డా॥ ఎవీవీ శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, డా॥ జి సుభాష్‌చందర్, డా॥ జె రవీంద్రబాబు, వివిధ విభాగాల హెచ్‌ఓడిలు తదితరులు పాల్గొన్నారు.



## ఔట్‌సోర్సింగ్‌లో నియమింటానికై ఏఎన్‌ఎం ధరఖాస్తులను పరిశీలించిన ఐటిడిఏ పీవో

*భద్రాచలం ప్రభాతవార్త:*
గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లో ఏఎన్‌ఎంగా గిరిజన విద్యార్థులకు వైద్య సేవలు అందించుటకు గాను ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియమించుటకు అభ్యర్థినిలా సర్టిఫికెట్టు పరిశీలించడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్ అన్నారు. మంగళవారం పిఎంఆర్ భవనములోని సమావేశ మందిరంలో ఏఎన్‌ఎం పోస్టుల కొరకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థినీల సర్టిఫికెట్‌ల పరిశీలన జిల్లా వైద్యధికారిని శిరీష, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పీఎంఆర్సి అధికారుల కమిటీ సభ్యుల సమక్షంలో సర్టిఫికెట్లు పరిశీలించడం జరిగిందని, 85 పోస్టులకు గాను 110 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకుఆన్నరని, వారి యొక్క విద్యా, ఏఎన్‌ఎం శిక్షణ సభ్యుల సమక్షంలో జాబితా తయారు చేయడం జరుగుతుందని, ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు గతంలో పనిచేసిన వారికి తగిన ప్రాముఖ్యతనిస్తూ, వారి పనితనానికి అనుభవానికి బేరీజు వేసి మెరిట్ ప్రకారము కమిటీ సభ్యుల సమక్షంలో త్వరలో వారికి పోస్టింగులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సెలక్షన్ చేసిన జాబితాను కమిటీ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ప్రకారము వారికి ఆశ్రమపాఠశాల, వసతి గృహాలు, పీఎంహెచ్ హాస్టల్‌లో నియమించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమణయ్య, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ రాజ్‌కుమార్, కృష్ణసాగర్, ప్రిన్సిపాల్ హరిసింగ్ నాయక్, ఏటిడిఓలు నరసింహారావు, చంద్రమోహన్, ఏఎన్‌ఎం శిక్షణ ప్రిన్సిపాల్ అనురాధ, దేవదాసు గామయ్య, రమణమూర్తి, మెడికల్ సిబ్బంది, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు.